జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 190 విశాఖపట్నం | శనివారం 27 మార్చి 2021 | 8 పేజీలు | వెల : 5.00



## బంగ్లాదేశ్ విముక్తి కోసం జైలుకెళ్లా : మోదీ

ఢాకా : బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం తాను చేసిన సత్యాగ్రహం తన రాజకీయ జీవితం తొలినాళ్ళలో చేసిన పోరాటాల్లో ఒకటని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. తన రాజకీయ జీవితంలో కూడా బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటం చాలా ముఖ్యమైనదని చెప్పారు. తాను తన సహచరులతో కలిసి భారత దేశంలో సత్యాగ్రహం చేశానని చెప్పారు. అప్పట్లో తన వయసు ఇరవైలలో ఉండేదన్నారు. ఈ సత్యాగ్రహం సందర్భంగా జైలుకు కూడా వెళ్ళానని చెప్పారు. శుక్రవారం బంగ్లాదేశ్ 50వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఆ దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. మహోన్నత బంగ్లాదేశ్ సైనికులు, వారికి సహకరించిన భారతీయులు చేసిన గొప్ప త్యాగాలను ఎన్నటికీ మర్చిపోబోమని తెలిపారు. వారి ధైర్య, సాహసాలు ఎన్నటికీ మరపురావని చెప్పారు. ఢాకాలోని నేషనల్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బంగ్లాదేశ్ నేషనల్ డే ఉత్సవాల్లో మోదీ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పాల్గొన్నారు. మోదీ మాట్లాడుతూ, తన జీవితంలో ఈరోజు చాలా ముఖ్యమైనదని, ఈరోజు ఎన్నటికీ గుర్తుండిపోతుందని చెప్పారు. ఈ ఉత్సవాల్లో తనను భాగస్వామిని చేసినందుకు బంగ్లాదేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు మోదీ బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఏకే అబ్దుల్ మొమెన్‌తో చర్చలు జరిపారు. వివిధ మతాల పెద్దలు, మైనారిటీల ప్రతినిధులు, స్వాతంత్ర్య సమర యోధులు, భారత దేశ మిత్రులు, యువత్ ఐకాన్స్‌తో సమావేశమయ్యారని భారత దేశ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

# ట్రాకింగ్ మెకానిజం పటిష్టంగా ఉండాలి

## నూతన స్పందన పోర్టల్‌ను ప్రారంభించిన సీఎం జగన్



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మరింత ఆధునీకరించిన నూతన స్పందన పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పౌరుడు వినతిపత్రం ఇచ్చాక అది పరిష్కారం అయ్యే తీరును నేరుగా అధికారులు, ఉన్నతాధికారులు ట్రాక్ చేయాలి. ఈ ట్రాకింగ్ మెకానిజం చాలా పటిష్టంగా ఉండాలి. పౌరులనుంచి గ్రీవెన్స్‌లను పరిష్కరించకుండా పక్కనపడేసే పరిస్థితి ఉండకూడదు. నేరుగా సీఎం కార్యాలయ అధికారులు కూడా గ్రీవెన్స్‌ల పరిష్కారంపై ఎప్పటికప్పుడు పరిశీలన, సమీక్ష చేయాలి. గ్రీవెన్స్‌ను తిరస్కరిస్తున్నప్పుడు ఎందుకు తిరస్కరిస్తున్నారో కచ్చితంగా చెప్పగలగాలి. అలాగే పౌరుడి నుంచి వచ్చిన గ్రీవెన్స్ పరిష్కారానికి అర్హమైనదిగా గుర్తించిన తర్వాత తప్పకుండా దాన్ని పరిష్కరించాలి. నిర్ణీత సమయంలోగా గ్రీవెన్స్ పరిష్కారం కాకపోతే అది ఏ స్థాయిలో నిలిచిపోయింది అన్నది తెలియాలి. సంబంధిత సిబ్బంది, అధికారికి అలర్ట్స్ వెళ్లాలి. స్పందన వినతుల పరిష్కారమనేది కలెక్టర్ల పనితీరుకు ప్రమాణంగా భావిస్తాం" అని అన్నారు.

**పటిష్టంగా నవరత్నాల అమలు**

నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని తెలిసిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి. అయినప్పటికీ ఎవరైనా మిగిలిపోయిన పక్షంలో పథకం అమలు చేసిన తేదీ నుంచి నెలరోజుల పాటు వారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వాలి. తర్వాత నెలలో వెరిఫికేషన్ చేయాలి. వాటిని వెంటనే పరిష్కరించి.. మూడో నెలలో వారికి నిధులు విడుదల చేయాలి. అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్టు అవుతుంది.

**అర్హులందరికీ ఇళ్ల పట్టా**

దరఖాస్తు చేసిన మిగతా 2లో..

## మరాఠా రిజర్వేషన్లపై తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** విద్యా, ఉద్యోగాల్లో మరాఠాలకు రిజర్వేషన్లు కల్పిస్తున్న ఓ మహారాష్ట్ర చట్టం రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన అన్ని పిటిషన్లపై తీర్పు రిజర్వ్ చేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేయాలంటూ 1992లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలన్న అంశంపైనా తీర్పును రిజర్వ్ చేసింది. జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎల్ నాగేశ్వరరావు, జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ హేమంత గుప్త, జస్టిస్ రవీంద్ర భట్‌లతో కూడిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరుపుతోంది. రిజర్వేషన్లకు పరిమితులు విధిస్తూ తొమ్మిది మంది సుప్రీం న్యాయమూర్తులు వెలువరించిన తీర్పును పునఃసమీక్షించే అంశంపై అన్ని రాష్ట్రాల నుంచి అభిప్రాయం తీసుకోవాలని కూడా బెంచ్ నిర్ణయించింది. మార్చి 15న ఈ కేసులో తుదివాదనలు జరిగాయి. మహారాష్ట్రలో సమాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఎస్ఈబీసీ) చట్టం-2018 కింద విద్యా, ఉద్యోగాల్లో మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని బోంబే హైకోర్టు సమర్థించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ల దాఖలయ్యాయి. మొత్తం రిజర్వేషన్లను సుప్రీంకోర్టు 50 శాతానికి పరిమితం చేసినప్పటికీ.. ప్రత్యేక పరిస్థితుల్లో దీన్ని విస్తరించుకోవచ్చని 2019 జూన్ 27న బోంబే హైకోర్టు తీర్పు వెలువరించింది. కాగా ఎస్ఈబీసీ చట్టం కింద విద్య, ఉద్యోగాల్లో మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగబద్ధమేనంటూ ఇప్పటికే కేంద్రం సుప్రీంకోర్టుకు విన్నవించింది.

## రైతులకు పూర్తిస్థాయిలో వ్యవసాయ రుణాలు

### వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** రైతులకు వ్యవసాయ రుణాలను పూర్తి స్థాయిలో అందిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కౌలు రైతులకు బ్యాంకులు సక్రమంగా రుణాలు ఇవ్వడం లేదని గుర్తించామని పేర్కొన్నారు. సున్నవడ్డీ రుణాలు, ఉచిత పంటల బీమాను రైతులకు అందిస్తున్నామని తెలిపారు. 4,700 కోట్ల వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేసిందని.. ప్రభుత్వానికి నష్టం వచ్చినా, రైతులకు నష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో 2900 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. 1300 కోట్ల నాబార్డ్ రుణాన్ని తీసుకుంటున్నామని మంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు.

## గేట్ల ట్రయల్ రన్ విజయవంతం



**పోలవరం, ప్రజాపాలన ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను వైఎస్ జగన్ ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోంది. వీలైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పోలవరం ప్రాజెక్టులో మరో కీలక అంకం పూర్తయ్యింది. గేట్ల ట్రయన్ రన్ విజయవంతమైంది. మొత్తం 48 గేట్లకు గానూ 34గేట్ల అమరిక పనులు, మొత్తం 96 సిలిండర్లకు గానూ 56 సిలిండర్ల బిగింపు పనులు పూర్తయ్యాయి. 24 పవర్ ప్యాక్ లకు గానూ 5పవర్ ప్యాక్‌లు బిగింపు పూర్తయ్యింది. ఒక్కో పవర్ ప్యాక్ సాయంతో రెండు గేట్లను ఎత్తవచ్చు. 10 రివర్ స్లూయిజ్ గేట్లకు గానూ 10గేట్ల అమరిక, 3 రివర్ స్లూయిజ్ గేట్లకు సిలిండర్ల అమర్చడం పూర్తి అయింది. ఇప్పటికే 44,43వ గేట్లకు కిందకి పైకి ఎత్తడంతో ట్రయల్ రన్ విజయవంతమైంది. మొదటిగా 44వ గేటును 6 మీటర్లు పైకి ఎత్తి మరలా 3 మీటర్లు కిందకి అధికారులు దించారు. హైడ్రాలిక్ సిలిండర్ సాయంతో గేటును నిమిషానికి 1.5మీటర్లు ఎత్తే విధంగా రూపొందించారు. 2400 టన్నుల వత్తిడిని సైతం తట్టుకునేలా గేట్ల డిజైన్ చేశారు.ట్రయల్ రన్ విజయవంతం కావడంతో మిగతా గేట్లను ఎత్తేందుకు చురుగ్గా పనులు సాగుతున్నాయి.

గేట్ల ట్రయల్ రన్ పనులను పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ సీఈ సుధాకర్ బాబు, ఎన్ఈ నరసింహమూర్తి, మేఘా ఇంజనీరింగ్ సంస్థ జీఎంలు సతీష్ బాబు, మిశ్రా,బెకెం ఇంజనీరింగ్ సంస్థ ప్రాజెక్ట్ ఇంచార్జి ఎ.నాగేంద్ర పరిశీలించారు.

## విద్యారంగంలో నాణ్యత ప్రమాణాలు పెంచుతాం..

### విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్



**విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :** అటానమస్ కాలేజీల్లో పరీక్ష విధానంలో మార్పులు తీసుకువస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, అటానమస్ కాలేజీల్లో సొంతంగా పేపర్లు తయారు చేసుకోవడానికి కుదరదని స్పష్టం చేశారు. వాళ్లకు వారే పరీక్షలు పెట్టుకునే పరిస్థితి ఇక ఉండదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అటానమస్ కళాశాలపై సమీక్ష జరిపారని చెప్పారు. రాష్ట్రంలో 109 అటానమస్ కాలేజీలు ఉన్నాయని.. అక్కడ అక్రమాలు జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రతి డిగ్రీ విద్యలోనూ నైపుణ్యం పెంచాలని సీఎం నిర్ణయించారని.. మిగతా 2లో..








# నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటాం : మంత్రి పేర్ని నాని

- నరసరావుపేట లో ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయ కాపు ,తెలగ ఆరామ క్షేత్రం ప్రారంభోత్సవం
- 200 కుటుంబాలు టీడీపీ,జనసేన పార్టీ నుండి వైస్సార్సీపీలోకి చేరిక
- నరసరావుపేట నందు వైస్సార్సీపీలోకి భారీగా వలసలు




**నరసరావుపేట, ప్రజాపాలన ప్రతినిధి :** నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని మేము ఆదర్శంగా తీసుకుంటామని మంత్రి పేర్ని నాని అన్నారు పట్టణంలోని కాపు తెలగ ఆరామ క్షేత్రం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖామంత్రి శ్రీ పేర్ని నాని, ఎమ్మెల్సీ, చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు , నరసరావుపేట ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ,నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డి , జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ,గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు , డీసీసీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామంజనేయులు , నరసరావుపేట జమిందార్ ,వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్ , నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ పాల్గున్నారు. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ ఎటువంటి పనినైనా ఎంతటి వ్యక్తినైనా ఒప్పించి మెప్పించి సాధించగల నాయకుడు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీకు దొరకడం మీ అదృష్టం అని అన్నారు.

వైసిపి ప్రభుత్వ సుపరిపాలన ఆకర్షితులై అన్ని పార్టీల నుండి 200 కుటుంబాలు వైసీపీ లోకి చేరడం శుభ సందర్భం. మీ అందరినీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నరసరావుపేట కాపు సోదరులకు 30 ఏళ్ల కల నేడు నెరవేరుతున్న నందుకు సంతోషంగా ఉంది. అందరి సమిష్టి కృషి వలన నేడు ఈ కార్యక్రమం జయప్రదం జరిగింది ఈ సందర్భంగా శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ కీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ప్రతి ఇంటికి రెండు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అని అన్నారు కులమతాలకతీతంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని జగన్మోహన్ రెడ్డి ఇ ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని నిలబెట్టి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు ఈరోజు నరసరావుపేట లో కాపులకు ప్రత్యేకంగా గా కాపు తెలగ ఆరామ క్షేత్రం నిర్మించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు పట్టణంలో గుంటూరు నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాకింగ్ మెకానిజం పటిష్టంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

90 రోజుల్లో ఇంటి పట్టా అందాలి. కచ్చితంగా 90 రోజుల్లో ఇంటి పట్టా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదే. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నది ప్రభుత్వ కృతనిశ్చయం కాగా, పాత స్పందన పోర్టల్‌లో 2677 సబ్జెక్టులు, 27,919 సబ్ సబ్జెక్టులు ఉండేవి. అప్‌డేషన్ చేసిన పోర్టల్‌లో 858 సబ్జెక్టులు, 3758 సబ్ సబ్జెక్టులు ఉన్నాయి. దీనివల్ల చాలావరకూ సమయం ఆదా అవుతుంది. గ్రామ, వార్డు సచివాలయాలు లక్ష్యంగా కొత్త స్పందన పోర్టల్‌లో పౌరులు నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. గ్రామ సచివాలయాల ద్వారా కాని, కాల్ సెంటర్ ద్వారా కాని, వెబ్ అప్లికేషన్ ద్వారా కాని, మొబైల్ యాప్ ద్వారా కాని, ప్రజా దర్బార్ల ద్వారా కాని వినతులు ఇచ్చే అవకాశం ఉంది. తీసుకున్న వినతులు అత్యంత తీవ్రమైనవి, తీవ్రమైనవి, సాధారణమైనవిగా వర్గీకరిస్తారు. తాము ఇచ్చిన వినతి లేదా, దరఖాస్తు ఏ స్థాయిలో ఉందో తెలుసుకునేందుకు మూడు ఆప్షన్స్ ఉంటాయి. వెబ్ లింక్ ద్వారా లేదా 1902కు కాల్‌చేసి లేదా, గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుంది. తాము చేసిన వినతి పరిష్కారం పట్ల పౌరుడు సంతృప్తి చెందకపోతే తిరిగి మళ్లీ అదే ఫిర్యాదును ఓపెన్ చేసి జిల్లాస్థాయిలో లేదా విభాగాధిపతిస్థాయిలో మళ్లీ విజ్ఞాపన చేయవచ్చు. సేవలపట్ల పౌరుడు నుంచి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటారు. వినతుల పరిష్కారంలో నాణ్యత ఉందా? లేదా? అని తెలుసుకోవడానికి క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో సర్వేలు థర్డ్ పార్టీ ఆడిట్‌కూడా జరుగుతుంది.

## విద్యారంగంలో నాణ్యత ప్రమాణాలు పెంచుతాం..

(మొదటిపేజీ తరువాయి)

అందుకే డిగ్రీలో అప్రెంటిస్ విధానం తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పూర్తి పారదర్శకత తేవాలని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అడ్మిషన్లలో రిజర్వేషన్లు పాటించడంలేదని.. అందుకే ఆన్‌లైన్‌లో అడ్మిషన్ల విధానం తెచ్చామని వెల్లడించారు. ప్రతిపక్షాలు, వాటి అనుకూల పత్రికలు చాలా దుష్ప్రచారాలు చేశాయని.. కానీ గత ఏడాది కంటే డిగ్రీ అడ్మిషన్లు పెరిగాయని మంత్రి వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు దక్కాయని పేర్కొన్నారు. అటామనస్ కాలేజీల్లో ఇన్నాళ్లు జరిగిన అక్రమాలకు చెక్ పెట్టామన్నారు. దీనికి ఆటంకం కల్పించాలని ప్రయత్నించినా తాము అధిగమిస్తామన్నారు. నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు సీఎం జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు యూజీసీతో కూడా దీనిపై సంప్రదిస్తామని తెలిపారు. అన్ని కాలేజీల్లో అకడమిక్ ఆడిటింగ్ కూడా చేస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు.

## ఏపీలో కొత్తగా 984 కరోనా కేసులు




**అమరావతి, ప్రజాపా లన ప్రతినిధి :** ఆంధ్రప్ర దేశ్‌లో కరోనా కేసులు మళ్లీ భారీగా పెరుగుతు న్నాయి. గత 24 గం టల్లో రాష్ట్రంలో 40, 604 కోవిడ్ పరీక్షలు నిర్వహించగా, 984 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 89,6863 మంది కరోనా వైరస్ బారినపడ్డారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. గడచిన 24 గంటల్లో 306 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 88,5515 మంది డిశ్చార్జ్ అయ్యారు. కరోనా సోకి గత 24 గంటల్లో చిత్తూరు, విశాఖపట్నంలో ఒక్కొక్కరు చొప్పున ఇద్దరు మృతిచెందగా, ఇప్పటివరకు 7,203 మంది మరణించారు. ఏపీలో ప్రస్తుతం 4145 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి. నేటి వరకు రాష్ట్రంలో 1,49,16,201 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## ఏఎంసీ కమిటీ కొనసాగింపు - బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం




**వేటపాలెం, ప్రజాపాలన ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఏఎంసీ కమిటీ కొనసాగింపునకు ఉత్తర్వులు ఇవ్వడంతో పాత పాలకవర్గం శుక్రవారం మరోసారి బాధ్యతలు చేపట్టారు. చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మార్పు గ్రెగోరి డైరెక్టర్లు పదవీ బాధ్యతలు స్వీకరించడం స్వీకరించారు. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రెగోరి అధ్యక్షతన ఈ కమిటీ శుక్రవారం మండలంలోని దేశాయిపేటలో ఉన్న ఏఎంసీ కార్యాలయంలో సమావేశమై మినిట్స్ లో సంతకాలు చేశారు. ఇదే విషయాన్ని మార్కెటింగ్ శాఖ కమిషనర్ కి కూడా లిఖితపూర్వకంగా తెలియజేశారు. రెండ్రోజుల క్రితం మార్పు గ్రెగోరి అధ్యక్షతన చీరాల ఏఎంసీ కమిటీని మరో ఏడాది కాలం కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం తెలిసిందే.

ఈ సందర్భంగా మార్పు గ్రెగోరి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న జగన్ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా తాము కూడా విధులు నిర్వర్తిస్తానని చెప్పారు. తమ కమిటీ కొనసాగింపునకు తిరిగి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైస్. జగన్మోహన రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబుకి, చీరాల నియోజకవర్గ వై.సి.వి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్‌కి ధన్యవాదాలు తెలిపి మా పై ఉంచిన బాధ్యతను సక్రమం గా నిర్వర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వూటుకూరి శ్రీనివాసరావు, బజ్జి బాబు, షేక్ సత్తార్, సుబ్బారావు, కంది బుజ్జెమ్మ, మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధికారులు పని చేయాలి: ఎంపిడిఓ



**వేటపాలెం, ప్రజాపాలన ప్రతినిధి :** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ కె నేతాజీ ఆధ్వర్యంలో మండల కార్యాదర్శుల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఇంటి పన్నుల వసూలు జరుగుటలో జాప్యం జరుగుతోందని వాటిని సత్వరంగా చేపట్టి 100 శాతం జరిగేలా చూడాలని కోరారు. ఇక మండలంలో కోవిడ్ కేసులను రాకుండా ప్రతి గ్రామ పంచాయతి లోను తగు చర్యలు చేపట్టాలని, పారిశుధ్యం విషయంలో ఎప్పటికప్పుడు శ్రద్ద తీసుకోవాలని, ప్రజలలో కోవిడ్ పై అవగాహన కల్పిస్తూ కర పాత్రలు, గోడ పత్రికలు వేయించి కరోనా జాగ్రత్తలు పాటించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తప్పక మాస్క్ ధరించేలా, శానిటేషన్ పద్ధతులు పాటించేలా, పచారి సరుకులు దుకాణలలో, శుభకార్యలలో సమాజిక దూరం పాటించేలా చూడాలని కోరారు. మండల ఆరోగ్య కేంద్రంలో ఉచిత కోవిడ్ టెస్టులు, వ్యాక్షినేషన్ డాక్టర్ ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని, వయసు పైబడిన వారు కూడా వ్యాక్షినేషన్ చేయించుకోవచ్చని కనుక ప్రజలందరినీ కోవిడ్ జాగ్రత్తలు పాటించేలా చూసి, కోవిడ్ కేసులు రాకుండా చూడాలని ఈ సందర్భంగా మండలలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట కార్యదర్శి బెల్లంకొండ ప్రసాద్, పందిళ్లపల్లి కార్యదర్శి సూర్య నారాయణ, చల్లారెడ్డి పాలెం కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రిలో ఉద్యోగాలు




**తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుప తిలో ఉన్న ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రి ఒప్పంద, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం పోస్టుల సంఖ్య: 34 పోస్టుల వివరాలు: ల్యాబ్ టెక్నీషియన్లు-03, థియేటర్ అసిస్టెంట్-04, ఏఎన్ఎంలు - 09, ల్యాబ్ అటెండెంట్లు-04, అటెండీస్- 05, వార్డ్ బాయ్స్-04, స్ట్రెచర్ బేరర్స్-05. అర్హత: పోస్టును అను సరించి ఐదు, ఏడు, పదోతరగతి, ఇంటర్మీడియట్, సంబంధిత కోర్సుల్లో డిప్లొమా, బీఎస్సీ, పీజీ డిప్లొమా ఉత్తీర్ణులవ్వాలి. వయసు: 31.12.2020 నాటికి 42 ఏళ్లు మించకూడదు. ఎంపిక విధానం: అకడమిక్ మార్కులు, వయసు ప్రాతిపదికన ఎంపిక ప్రక్రియ నిర్వహి స్తారు. దరఖాస్తు విధానం: రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా/నేరుగాగాని ఆఫీస్ ఆఫ్ ద సూపరింటెండ్, ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రి, తిరుపతి చిరునామాకు పంపించాలి. దరఖాస్తులకు చివరి తేది: 26.03.2021

## అవ్వారు ఆదెమ్మ వర్ధంతికి విద్యార్థులకు స్కాలర్ షిప్పులు



**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** అవ్వారు ఆదెమ్మ సత్రం వ్యవస్థాపకురాలు అవ్వారు ఆదెమ్మ వర్ధంతి కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా అవ్వారు ఆదెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం పొన్నూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మున్సిపల్ ఉన్నత పాఠశాల ,మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లకు చెందిన 40 మందిప్రథమ ద్వితీయ స్థానాలు లో ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు 35 వేల రూపాయల స్కాలర్షిప్ ,పదిమంది పేద విద్యార్థిని విద్యార్థులకు ఐదు వేల రూపాయలు మొత్తం 40 వేల రూపాయలు స్కాలర్షిప్లను పంపిణీ చేయడం జరిగింది .విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య సంఘరాష్ట్ర సెక్రెటరీ బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు మాట్లాడుతూ అవ్వారు ఆదెమ్మ వంటి వారు విద్యాభివృద్ధి కోసం చేస్తున్న సేవలు ప్రస్తుత సమాజంలో పలువురికి ఆదర్శంగా నిలుస్తారు అని పేర్కొన్నారు .ఫౌండర్ ట్రస్టీ అవ్వారు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అవ్వారు ఆదెమ్మ సత్రం ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్పులు అందజేయడం ఎంతో గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో అవ్వారు ఆదెమ్మ సత్రం కార్యనిర్వహణాధికారి కె . భవాని ప్రసాదరావు ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు అవ్వారు కుటుంబీకులు సత్రం సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

## భారత్ బంద్ కు ప్రజల మద్దతు




**వేటపాలెం, ప్రజాపాలన ప్రతినిధి :** సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతు సంఘాల పిలుపు మేరకు శుక్రవారం దేశ వ్యాప్తంగా భారత్ బంద్ ప్రజల మద్ధతుతో స్వచ్ఛందంగా నిర్వహించడం జరిగింది. విద్యాసంస్థలు, వ్యాపారస్థులు, కార్మికలు పూర్తి స్థాయి సహకరించడం జరిగింది. ఈ సందర్భంగా వేటపాలెం మండలంలోని వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తూ, అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రదాని నరేంద్రమోడీ ప్రభుత్వరంగ సంస్థలైన బ్యాంకులు, ఇన్సూరెన్స్, రైల్వేలు, ఓడరేవులు, విద్యుత్, ఆర్ టి సి, ఆయిల్, రక్షణ, గ్యాస్, విమానాయనం తదితర సంస్థలు ప్రయివేట్ పరం చేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుటకు ప్రయత్నిస్తున్నారని, లక్షల కోట్లరూపాయల ప్రజా ఆస్తులను అంబానీ, ఆదాని లాంటి వారికి ధారాదత్తం చేస్తున్నారని, విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటికరణ చేయుటకు మొగ్గు చూపుతున్నారని, ఇలా ఒక్కటొక్కటిగా చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు తగిన సమాధానం చెప్పుటకు దేశవ్యాప్త బంద్ చేపడుతున్నామని, ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలకు దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని, అందుకే ప్రభుత్వ వైఖరి మారే వరకు పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయని సుబ్రహ్మణ్యం, యారసు దేవేంద్ర, భాస్కర రావు, పింజల భూషణ్ బాబు, పసుమర్తి చంద్ర మౌళి, బాబురావు, టి.కృష్ణారెడ్డి, లేళ్ల రమేష్, వి.సుబ్బారావు, అయ్యప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రవాణాశాఖలో ఎంఎస్ఎం యూనిట్స్‌కి తప్పక ప్రోత్సాహం

## -రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పేర్ని నాని

**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** నరసరావుపేట పార్లమెంటు కేంద్రంలో ఒక ప్రేవేటు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పేర్ని వెంకట రామయ్య ని గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ నాన్ ఆఫీసీయో సభ్యులు ప్రెసిడెంట్ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాఘవరపు కనక దుర్గ పద్మజ మర్యాద పూర్వకంగా కలవటం జరిగిన. ఈ సందర్భంగా ఆమె మంత్రి కి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకొల్సిన జాగ్రత్తలలో భాగంగా రెండు సూచనలు చేయడం జరిగింది మొదటిది తమిళనాడు తరహాలోనే ఆంద్రప్రదేశ్ లో కూడా ప్రతిఒక్క జిల్లాలో రహదారి భద్రతా కమిటీ కి కన్వీనర్ గా ఆయా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ని నియమించి మూడు నెలలకు ఒక్కసారి కాకుండ ప్రతినెలా చివరి శనివారం కమిటీ సమావేశం నిర్వహించాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజనరీ లో భాగంగా యమ్. యస్. యమ్. ఈ యూనిట్లకు రవాణా శాఖ లో



లైసెన్స్ మంజూరు లో జాప్యం లేకుండా చూడాలని రోడ్డు సేఫ్టీ యన్. జి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలకు ఉపాధి కలిపించే ప్రభుత్వం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో ప్రజల అభివృద్ధి సంక్షేమం దిశగా మంత్రులు పనిచేస్తున్నారు అని, తప్పనిసరిగా యమ్. యస్. యమ్. ఈ యూనిట్లకు ప్రోత్సాహం ఉంటుంది అని ముఖ్యంగా రవాణా శాఖ లో డెప్యూటీ ట్రాన్స్పోర్ట్ స్థాయి అధికారులు యమ్. యస్. యమ్. ఈ యూనిట్లకు పర్మిషన్ ఇవ్వడానికి ఎటువంటి జాప్యం లేకుండా ఇవ్వడానికి తగు అదేశాలు జారీ చేయడం జరుగుతుందని, ఈ ప్రభుత్వం రోడ్డు భద్రత పై ప్రజల్లో ముఖ్యంగా రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ పై అవగాహన కలిపించడానికి యన్. జి. ఓ సంస్థలను భాగస్వామ్యం తప్పకుండా చేస్తుంది అని పేర్కొన్నారు.

# రైతులకు, కార్మికులకు అండగా ఉంటాం




- రైతుల ప్రయోజనాలను నష్టపరిచే నూతన చట్టాలను వెనక్కి తీసుకోవాలి
- కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడాన్ని ఖండిస్తున్నాం
- విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు.. కాపాడుకునేందుకు ప్రత్యక్ష పోరాటం..
- ఎన్జీవో నేతలు యన్.చంద్రశేఖర రెడ్డి, బాబు రెడ్డి, ఏ.విద్యాసాగర్..

రైతుల ప్రయోజనాలకు భంగం వాటిల్లే విధంగా ప్రవేశ పెట్టిన నూతన చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోని పక్షంలో ఏపియన్ జీఓ అసోసియేషన్ ప్రత్యక్ష కార్యాచరణలో పాల్గొంటుందని ఏపి యన్ జిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యన్. చంద్రశేఖర రెడ్డి అన్నారు. ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏఐయస్జియఫ్) పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల భోజన విరామసమయ నిరశన ప్రదర్శనలో భాగంగా శుక్రవారం విజయవాడ లోని పంచాయతీరాజ్ శాఖ ఆవరణలో ఏపి యన్ జిఓ అసోసియేషన్ పశ్చిమ కృష్ణా శాఖ అధ్యక్షులు ఏ. విద్యాసాగర్ నేతృత్వంలో నిర్వహించిన నిరశన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి యన్ జిఓ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు యన్. చంద్రశేఖర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిరశన ప్రదర్శనలో పాల్గొన్న ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు వివిధ రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరశనగా ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నిరశన ప్రదర్శనలకు పిలుపునిచ్చిందన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల రైతులకు, ఉద్యోగులకు నష్టం వాటిల్లే విధంగా నూతన చట్టాలను ప్రవేశ పెట్టడం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని తీసుకోవడం దేశవ్యాప్తంగా ఉద్యోగులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. కేంద్రప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా తీసుకువచ్చిన చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఢిల్లీలో వేలాదిమంది రైతులు గత మూడు మాసాలకు పైగా నిరసన ప్రదర్శనలు చేస్తున్నప్పటికీ రైతు సంఘాల ప్రతినిధులతో చర్చల పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. ఇప్పటి కైనా చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మన రాష్ట్ర ప్రజలకు మణిహారమైన విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని లాభాలబాటలో నడిపించి ఉద్యోగులకు మరింత ప్రయోజనం చేకూరేవిధంగా చర్యలు తీసుకోవాల్సిందిపోయి స్టీల్ ప్లాంటుకు ఎటువంటి సహకారం అందించక పోవడంతో పాటు నష్టాల సాకు చూపి ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలనే నిర్ణయా న్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఇటువంటి చర్యలను విడనాడకపోతే రాష్ట్ర ఉద్యోగుల పక్షాన ప్రత్యక్ష కార్యాచరణలో పాల్గొని తమ నిరశనను మరింత ఉధృతం చేసేందుకు వెనుకాడబోమన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించాలన్న నిర్ణయాన్ని రైతులకు నష్టం వాటిల్లే నూతన చట్టాలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఏపి యజఓ అసోసియేషన్ పశ్చిమ కృష్ణా అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలను విడనాడేవరకూ ఉద్యోగ సంఘాలు ఉద్యోగులు ఐకమత్యంతో పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కరోనాకారణంగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఒక విడత డిఏను పూర్తిగా నిలిపివేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే డిఏను నిలుపుదల చేసన్తా నిర్ణయం తీసుకోవడం బాధాకరం అన్నారు. ఈవిషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సిపియస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాతవిధానాన్ని అవులు చేయాలని ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఆదిశలో చర్యలు తీసుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేయడం సరికాదన్నారు. తక్షణమే సిపియస్ రద్దుపై నిర్ణయాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఉద్యోగ వ్యతి రేకవిధానాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడనాడి ఉద్యోగుల సంక్షేమంపట్ల శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణను ప్రతి 5 సంవత్సరాలకు అవులు చేయవలసి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు అమలు చేయకపోవడంపట్ల ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురి అవుతున్నారన్నారు. వెంటనే పిఆర్‌సిని అమలు చేయడంతోపాటు నిలుపుదల చేసిన డిఏలను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు అలు పెరగని పోరాటం చేసి ఫలితాలను సాధించికున్న ఘనత ఏపి యన్ జిఓ అసోసియేషన్ కే దక్కుతుందన్నారు. ఉద్యోగ సంఘాలు ఉద్యోగులు ఐకమత్యంతో పోరాటం చేయడం ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గమనిస్తున్నారని విద్యాసాగర్ తెలిపారు. ఉద్యోగుల న్యాయబద్ధ మైన హక్కులను సాధించే దిశలో ముందుకు సాగుదామని ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

నిరశన ప్రదర్శన కార్యక్రమంలో యజఓ జెఏసి రాష్ట్ర ఛైర్మన్ పి.బాబురెడ్డి, యన్ జిఓ సంఘం రాష్ట్ర నాయకులు విజయకుమార్ రెడ్డి , రంగారావు, తులసీరత్నం, రాజకుమారి, జిల్లా నేతలు యండి. ఇక్బాల్, పి. రమేష్, యం. రాజుబాబు, బి. సతీష్ కుమార్, యన్. హేమకళ్యాణి, కె.శివలీల, సిటీ నేతలు జె.స్వామి, సంపత్ కుమార్, ట్రజరీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ బాబు, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘం నాయకులు సాంబశివరావు, పంచాయతీరాజ్ డిప్లమో ఇంజినీరింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె. శ్రీనివాస్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.యస్. సాయిరామ్, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# కంచికచర్లలో బంద్ సంపూర్ణం

**కంచికచర్ల మార్చి 26.ప్రజాపాలన ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయ డంతో పాటు విశాఖ ఉక్కును కాపాడాలని కేంద్రం అ మలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకం గా దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం కంచిక చర్ల లో సిపిఎం సిఐటియు ప్రజాసంఘాల ఆధ్వ ర్యం లో చేపట్టిన బంద్ సంపూర్ణంగా జరిగింది. సిపిఎం సిఐటియు ప్రజాసంఘాల నాయకులు స్థానిక సిఐటి యు కార్యాలయం వద్ద నుండి జాతీయ రహదారిపై నెహ్రూ సెంటర్ జుజ్జూరు రోడ్డు చెవిటికల్లు రోడ్డు సెంట ర్ బంకు సెంటర్ వరకు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ని నాదాలు చేస్తూ నిరశన ప్రదర్శన చేశారుచేశారు. ఈ సందర్భంగా



పట్టణంలో అన్ని వర్తక వ్యాపార వాణి జ్య సంస్థలు తోపాటు సినిమా హాళు బ్యాంకులు ప్రై వేటు కార్యాలయాలను మూయించి వేశారు. బందు సందర్భంగా ఆర్టీసీ బస్సులు తిరగకపోవడంతో ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులు లేక నిర్మానుష్యంగా మారింది. ప్రజలకు కూడా స్వచ్ఛందంగా బంద్ కు సహక రించడంతో బందు ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జి హరికృష్ణ రెడ్డి నాయకులు లంకోజి నాగమల్లేశ్వర రావు సిఐటియు మండల అధ్యక్షులు బెజ్జం భూషణం బహుజన రచయితల వేదిక జిల్లా కన్వీనర్ తంగిరాల సోనీ ప్రజా సంఘాల నాయకులు నాయకులు అమర్లపూడి ఆశీర్వాదం ఆళ్ల శ్రీను కంభంపాటి మాధవ లక్కిశెట్టి ఆం జనేయులు యాదాల కోటయ్య శేషం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సీఎంని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతికత ధూళిపాళ్లకు లేదు : ఎమ్మెల్యే కిలారి

**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** అమరావతి భూముల విషయంలో గాని ఇతర ఏ విషయంలో నైనా విమర్శించే నైతిక హక్కు స్థాయి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు లేదని స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య స్పష్టం చేశారు. శుక్రవారం పొన్నూరు లోని వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజధాని భూముల విషయంలో ఇన్ సైడ్ ట్రేడింగ్ చేసుకున్న ఘనత తెలుగుదేశం నాయకులకే దక్కుతుందన్నారు. రైతాంగాన్ని పోలీసులు తో బెదిరించి కారు చౌకగా కొందరు రైతులు భూములను దక్కించుకున్న టీడీపీ నాయకులు రియల్ ఎస్టేట్



వ్యాపారం చేశారన్నారు. ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సంగం డెయిరీ ని అక్రమంగా దక్కించుకున్న సంగతి ఎవరికి తెలియనిది కాదన్నారు. గుంటూరు, కృష్ణా జిల్లాల రైతులు తమ భూములు ఇచ్చి కష్టపడి నిర్మించుకున్న డెయిరీ ని ధూళిపాళ్ల తనదైన చందాన మార్చుకుని ఇవాళ నీతులు మాట్లాడాలంటే చెల్లదని తెలుసుకోవాలని హితవు పలికారు. 10ఎకరాల డెయిరీ భూమిని తీసుకుని తన స్వంత ఆసుపత్రి ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఆయన కుటుంబ సభ్యులు తోనే ఆసుపత్రి ని నిర్వహిస్తున్నారన్నారు. సమావేశంలో వైకాపా నాయకులు డాక్టర్ ఎన్. రూత్ రాణి, కోటా శ్రీనివాసరావు, వడ్రాణం ప్రసాద రావు, ఆకుల వెంకటేశ్వరరావు, బొద్దులూరి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ఏపీ కేబినెట్ ఆమోదం

**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** 2021 ఏడాది బడ్జెట్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఇందుకు సంబంధించిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర కేబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపింది. మూడు నెలల కాలానికి గాను కేబినెట్ దీనిని ఆమోదించింది. త్వరలోనే ఏపీ ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపనుంది. స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు జరగలేదు. దాంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.




ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 27 మార్చి 2021

# దేశం కోసమే అన్నదాతల ఆందోళన

దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఢిల్లీ సరిహద్దుల్లో 2020 నవంబరు 26న వేలాది ట్రాక్టర్లతో రైతు ఉద్యమం ప్రారంభమై, 4 నెలలుగా సంయుక్త కిసాన్ మోర్చా సమన్వయంతో కొనసాగుతోంది. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా 500కు పైగా రైతు సంఘాలు ఐక్యంగా దేశ వ్యాపితంగా సాగిస్తున్న చారిత్రాత్మక ఉద్యమమిది. గడ్డ కట్టే చలిలో ప్రారంభమై, భగ్గుమంటున్న ఎండల్లో మ్రగ్గుతూ, మోదీ ప్రభుత్వ అణచివేత, నిర్బంధం – భారీ బారికేడ్లు, ముళ్లకంచెలు, రోడ్డుకు అడ్డంగా కాంక్రీట్ గోడలు, భారీ రాతి బండలు, కందకాలు, నీటి ఫిరంగులు, బాష్పవాయు తూటాలు, లారీఛార్జీలు, అక్రమ అరెస్టులు, తప్పుడు కేసులు, రైతు ఉద్యమానికి మద్దతు తెలియచేసిన, వార్తలు రాసిన వారిపై కూడా దేశద్రోహం కేసులు బనాయింపు, మంచినీరు, విద్యుత్, నెట్‌వర్క్ ఆపివేయుట జరిగింది. అత్యంత దుర్మార్గంగా పచ్చి అబద్ధాలతో – అరాచక సంఘ వ్యతిరేకులు, దేశ విద్రోహులు, టెర్రరిస్టులు, ఖలిస్తాన్‌వాదులు, నక్సలైట్లు, పాకిస్థాన్, చైనా ఏజెంట్లు, ఆందోళనజీవులు, పరాన్నభుక్కులు అనీ నీచమైన దుష్ప్రచారం సాగిస్తోంది.

మోదీ సర్కార్ తెచ్చిన 3 వ్యవసాయ నల్ల చట్టాలు ఎందుకు రద్దు చేయాలి? వ్యాపారుల గుత్తాధిపత్యం, మధ్య దళారీ వ్యవస్థ రద్దు చేసి, పంటలకు ఎక్కువ ధర వచ్చేటట్లు చేయటానికి 3 వ్యవసాయ సంస్కరణల చట్టాలు తెచ్చామని మోద ప్రభుత్వం ప్రచారం సాగిస్తోంది. వ్యవసాయ మార్కెట్ల వెలుపల స్వేచ్ఛా మార్కెట్లలో పెద్ద పెద్ద కంపెనీలు, బహుళజాతి సంస్థలు రావటం వల్ల రైతుకు ఎక్కువ ధర లభిస్తుందనేది ఎండమావి లాంటిది. స్వేచ్ఛా మార్కెట్లలో పెద్ద కంపెనీల గుత్తాధిపత్యం ఏర్పడి, ధరలను వారే నిర్ణయిస్తారు. మధ్య దళారుల స్థానంలో ఏజెంట్లు వస్తారు. కాంట్రాక్టు వ్యవసాయంలోనూ పెద్ద కంపెనీలే ఆధిపత్యం వహించి, ఉత్పత్తి, మార్కెట్లను నిర్దేశిస్తారు. పంటలు వచ్చినప్పుడు మార్కెట్లో ధరలు తగ్గించి పెద్ద ఎత్తున నిల్వ చేసి, కృత్రిమ కొరత సృష్టించి, ధరలు పెంచి, రైతులు, వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తారు. ఈ చట్టాలు రైతుల కొరకు కాక, గౌతం ఆదానీ, అంబానీల లాంటి ఆశ్రిత పెట్టుబడిదారీ కార్పొరేట్ సంస్థలకు వ్యవసాయంపై ఆధిపత్యం ఏర్పరచటానికే మోదీ తెచ్చాడు. వీటి వల్ల, మద్దతు ధరల విధానం, ప్రభుత్వ సేకరణ, ప్రజా పంపిణీ వ్యవస్థ, వ్యవసాయ మార్కెట్లు క్రమంగా రద్దు అవుతాయి. రైతాంగం ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు రైతాంగం సబ్సిడీలు, మద్దతు ధరలు లేక, అప్పులపాలై, భూములు కోల్పోయి, తమ భూముల్లోనే కూలీలుగా పనిచేయాల్సి వస్తుంది.

మోదీ తీసుకు వచ్చిన వ్యవసాయ స్వేచ్ఛా మార్కెట్ల చట్టాల లాంటివి అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్సు, తదితర దేశాలన్నింటిలో అమలు జరిగాయి. ఆ దేశాలలో చిన్న, సన్నకారు రైతులంతా నాశనమై పెద్ద కంపెనీలు, పెద్ద పెట్టుబడిదారీ భూస్వాములే మిగిలారు. వ్యవసాయ స్వేచ్ఛా మార్కెట్లు అక్కడ రైతుల ఆదాయం పెంచటానికి తోడ్పడలేదు. అందువల్లనే, సామ్రాజ్యవాద దేశాలు అక్కడ వ్యవసాయానికి భారీగా సబ్సిడీలు – వ్యవసాయోత్పత్తి ఖర్చులో 17.8 శాతం 2019లో యిచ్చాయి. ఇందులో మార్కెటు మద్దతు ధర (ఎం.ఎస్.పి.) పేరిట 42.9 శాతం, రైతులకు వస్తున్న ఆదాయంలో సగటున 57 శాతం నేరుగా నగదు చెల్లిస్తున్నాయి. రైతులకు నేరుగానూ, పర్యావరణం పేరిట చెల్లించే సబ్సిడీలే ఎక్కువగా వుంటున్నాయి.

బీహారులో 2006లో వ్యవసాయ మార్కెట్ల వ్యవస్థను రద్దు చేసి, స్వేచ్ఛా మార్కెట్లకు గేట్లు తెరిచారు. గత 14 ఏళ్ళలో రైతుకు ఏ పంటకు కూడా కనీస మద్దతు ధర లభించక, తక్కువ ధరకు అమ్మి, ఎక్కువగా నష్టపోయింది. వ్యాపారులు తక్కువ ధరకు కొని పంజాబు, హర్యానాల మండీలలో మద్దతు ధరకు అమ్మి, వేల కోట్ల లాభాలు పొందారు.

ప్రభుత్వ మద్దతు, తోడ్పాటు లేకుండా వ్యవసాయం మనగలుగుతుందా? వ్యవసాయం, ఇతర రంగాలైన పరిశ్రమలు, సర్వీసు రంగాలకు భిన్నమైనది. ఇది ప్రకృతి వనరులైన భూమి, నీరు, సూర్యరశ్మిలపై ఆధారపడి వుంది. ప్రకృతి వైపరీత్యాలు – వర్షాభావం వల్ల కరువుబీ తుఫాన్లు, చీడ పీడలు వల్ల తరచుగా పంటలు దెబ్బతినడం చూస్తూనే వున్నాం. రైతు లేక పోతే, ఆహారం లేదు. అందువల్లనే వ్యవసాయాన్నీ, రైతునూ కాపాడుకొనుటకు అన్ని దేశాలూ, ముఖ్యంగా సామ్రాజ్యవాద దేశాలు పెద్ద ఎత్తున సబ్సిడీ లిస్తున్నాయి. కానీ, మన దేశంలో ప్రభుత్వాలు యిచ్చే నికర సబ్సిడీ లేక పోగా, రైతులే ప్రభుత్వాలకు 2000 – 2019 వరకు ఏడాదికి – 5 శాతం వ్యతిరేక సబ్సిడీ యిచ్చారనీ, మార్కెటు ధరలు, అంతర్జాతీయ మార్కెటు ధరల కంటే 14.8 తక్కువగా వున్నాయనీ 'ఆర్థిక సహకారం, అభివృద్ధి సంస్థ తన వ్యవసాయం పై నివేదిక –2020లో పేర్కొన్నది. దీనివల్ల, భారత రైతాంగం ఏడాదికి సగటున రూ. 2.65 లక్షల కోట్లు కోల్పోతున్నది.

కేంద్రం 2021–22కు ప్రవేశ పెట్టిన బడ్జెట్లో కేటాయింపులు వ్యవసాయానికి పెంచక పోగా తగ్గించింది. ఎరువులు, స్వల్పకాల వడ్డీ రాయితీల సబ్సిడీలు తగ్గించింది. ఇప్పటికే రసాయనిక ఎరువులు బస్తాకు రూ. 100–250 వరకు పెరిగింది. ఉపాధి హామీ, పి.యం. కిసాన్‌లకు కేటాయింపులు తగ్గించింది.

'ఆత్మనిర్భర్ అభియాన్' పేరిట దేశ వనరులు, ముఖ్యంగా లాభాలు వస్తున్న బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు, రక్షణ రంగంతో సహా దాదాపు ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించి, కార్పొరేట్లకు దారాదత్తం చేయటానికి కంకణం కట్టుకుంది. పెట్రోలు, డీజిలు ధరలు పెంచుతూ, పన్నుల ఆదాయం పెంచుకుంటున్నది. దీనివల్ల నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయి. దశాబ్దాలుగా కార్మికవర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కార్మిక చట్టాలను క్రోడీకరించే పేరిట కాలరాస్తున్నది. దేశంలో ప్రజాస్వామిక, లౌకిక రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, అన్ని తరగతుల ప్రజల హక్కులపై ఫాసిస్టు దాడులు సాగిస్తూ వుంది. రైతులు సాగిస్తున్న పోరాటం ప్రజల కోసం, దేశం కోసం జరుగుతున్న దేశభక్తియుత, ప్రజాస్వామిక పోరాటం. రైతాంగ డిమాండ్ల సాధనకై జరుగుతున్న ఉద్యమంలో భాగంగా మార్చి 26న జరుగుతున్న 'భారత్ బంద్'ను రాష్ట్రంలో విజయవంతం చేయుటకు మద్దతు తెలియచేసి, సహకరించడం అన్ని తరగతుల ప్రజల బాధ్యత.

# ఎక్కడ మన ప్రత్యామ్నాయ రంగస్థలం?

రంగస్థలం మరణించిందా? 1960వ దశకంలో పాశ్చాత్య ప్రపంచంలో తలెత్తిన ఈ ప్రశ్నను ఇవాళ తెలుగు సాంస్కృతిక రంగం ఎదుర్కొంటోందా? నిదానంగా మొదలైన తెలుగు సారస్వత వికాసం ఒక దశలో ఉవ్వెత్తున ఎగిసిపడి లక్షలాది మంది ప్రజల్ని చైతన్యపర్చడం ఒక గత చరిత్ర గానే మిగలనుందా? ఒకవేళ అదే నిజమైతే అందుకు కారణాలేమిటి? సుమారు 2500 సంవత్సరాల చరిత్ర కల ఒక కళా ప్రక్రియ అంత సులువుగా అంతమయ్యే అవకాశాలు లేవు. ఐతే, ప్రస్తుతం ఉన్న సాంస్కృతిక స్తబ్దతకి కారణాల్ని అన్వేషించడం ఒక తప్పనిసరి బాధ్యతాయుత కర్తవ్యం కావాలని మాత్రం సాంస్కృతిక శక్తులు గుర్తించాలి.

ప్రజా రంగస్థలం విభిన్నమైన ప్రజాతంత్ర ప్రయోగాల వేదిక. విస్తారమైన వ్యక్తీకరణలకి ఒక విశాలమైన మాధ్యమం. అనేక ప్రగతిశీల దృక్పథాల ప్రదర్శన నిలయం. నూతన భావాల్ని భావోద్వేగాలతో మిళితం చేసే ఆలవాలం. ఐతే, ఇదంతా చరిత్ర. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారతీయ ప్రత్యామ్నాయ రంగస్థలం ఒక దగ్గరకొచ్చి ఆగిందనచ్చు. సగటు మనిషి జీవితంతో అవిభాజ్యంగా భాగం కావలసిన సాంస్కృతిక రంగం 'పరాయీకరణ'కి గురయ్యి ఎటూ తేలని ఒక 'గందరగోళం' గా మిగలడం బాధాకరం. మార్పుకు మాధ్యమం కావాల్సిన రంగస్థలం, అన్నీ మూసుక్కూర్చోవడం దేనికి సంకేతం?

'మౌలిక సాహిత్యానికి ఉండవలసిన ప్రధాన గుణం సమకాలీనత. సమకాలీనత లేని రచన ఎంత గొప్పదైనా అది సాహిత్యం అనిపించుకోదని బోయి భీమన్న అన్నారు. 'సంగీత, సాహిత్య, నృత్య, చిత్ర, శిల్పకళల సమగ్ర రూపమే నాటకం' అంటూ, 'సత్య హరిశ్చంద్ర నాటకం చూసి ఎందరు సత్య వ్రతులయ్యారో తెలియదు కానీ, పాలేరు నాటకం చూచి వేల మంది పాలేళ్ళు, పాలేరు తనాలు వదిలేసి పాఠశాలల్లో చేరడం మాత్రం వాస్తవంగా జరిగిందని భీమన్న అన్నారు. వాసిరెడ్డి, సుంకరల 'ముందడుగు', 'మా భూమి?' వంటి నాటకాలు ఒక తరం ప్రజా ఉద్యమ వాతావరణాన్ని నిర్దేశించడంలో గొప్పపాత్ర పోషించాయి. ముఖ్యంగా, నాటి యువతకి దిశానిర్దేశం కావించి రాజకీయ, సామాజిక అవగాహనను పెంపొందించడంలో అవిస్మరణీయమైన అనుసంధాన మార్గంగా ఉన్నాయి.

అటువంటి మహోన్నత మాధ్యమం ఈ రోజు మార్పనే మాటకి భయపడుతూ కేవలం 'ప్రైజ్ మనీ ప్రదర్శనల'కే పరిమితం అయ్యే కాలక్షేప కార్యకలాపంగా మారడమంత సాంస్కృతిక విషాదం మరోటి లేదు. ఏం ప్రదర్శిస్తున్నామనేది కాదుబీ ఎవరి కోసం, ఎవరు ప్రదర్శిస్తున్నారనేది ప్రధానం అంటాడు మావో. అణగారిన ప్రజల కోసం, సామాజిక కార్యకర్తల కోసం అనేక నాటకాలు రాసిన జర్మన్ మేధావి, నాటకకర్త, బెర్టోల్ట్ బ్రెష్ట్ కూడా ఇదే మాటంటాడు.

పసిద్ధి చెందిన ప్రజా విద్యావేత్త, ప్రత్యామ్నాయ విద్యా తాత్వికుడు పాలో ఫ్రెరీ 'పీడితుల విద్యాశాస్త్రం' అభివృద్ధి చేసిన బ్రెజిల్ లోనే, 'పీడితుల కోసం రంగస్థలం' (%ఉష్ట్రమఫ్‌తీవ శీట్‌ ష్ట్రవ రాజూజూతీవంంవ%) అనే భావనను విస్తృతం చేసిన ఆలోచనాశీలి ఆగస్టో బోల్, ఆ విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ప్రవేశపెట్టి వృద్ధి చేసాడు. బోల్ ప్రభావంతో అనేకచోట్ల ఈ ప్రయోగాత్మక నాటక ప్రక్రియ పాదుకొంది. మైఖెల్ రోడ్ వంటి రంగస్థల కార్యకర్తలు బోల్ విధానాన్ని మరింత ముందుకు తీసుకుపోతూ, '%ఉష్ట్రమఫ్‌తీవ టశీతీ జశీఎఎబఅఱ్‌ఎ, జశీఅటశ్రీఱష్‌ ఁ ఱఅఖ్రీశీస్త్రబవ%' వంటి రచనలు కూడా చేసారు.

ఆధునిక నాటకానికి ఆయువుపట్టు 'అభివ్యక్తి'. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో కూడిన ఒక సమాలోచనను సహేతుకంగా నిర్మించడం ఈ ప్రయోగాత్మక రంగస్థల లక్ష్యం. నటనకి సంబంధించినంత వరకు ప్రత్యేక నైపుణ్యాలేవీ దీనికి అవసరం లేదు. జరుగుతున్న నాటకంలో ప్రేక్షకులు ప్రవేశించి అర్థవంతమైన మార్పులు, చేర్పులు చేసే అవకాశం ఈ 'పీడితుల రంగస్థల' ప్రత్యేకత. ప్రజా ఉద్యమాలతో పోలిస్తే ప్రజా నాటకం వెనకబడిన నేపథ్యంలో, ప్రత్యామ్నాయం అభివ్యక్తి ప్రధాన సాధనమైన 'సంభాషణ' (%ఱఅఖ్రీశీస్త్రబవ%)ని ఒక ప్రజాతంత్ర ప్రచార పనిముట్టుగా మల్చుకోవడం ఈరోజు అన్ని ప్రగతిశీల శక్తుల బాధ్యత.

ఈ క్రమంలో దేశవ్యాప్తంగా గతించిపోతున్న వివిధ నాటక కళా ప్రక్రియల అస్తిత్వానికి సంబంధించి, ఆయా కళారూపాలకి మద్దతుగా వాటిని బహుళ ప్రచారంలోకి తీసుకు వచ్చే ప్రయత్నాలు కూడా ఇతర రాష్ట్రాలలో ఆశాజనకంగా జరుగుతున్నాయి. ప్రత్యామ్నాయ సినిమా లాగానే ప్రత్యామ్నాయ నాటక కళా రంగాల్లో జరిగిన కృషిని నమోదు చేయాలనే ఒక స్పృహ ఈరోజు స్పష్టంగా కనిపిస్తోంది. ఆ దిశగా డాక్యుమెంటరీలు తీయడం, సాహిత్యం ప్రచురించడం మొదలైనవి ఆ మేరకు సాంస్కృతిక ఆరోగ్యానికి చిహ్నాలే.

దేశంలో సఫ్దర్ హష్మి మొదలుకొని గోరఖ్ పాండే దాకా, తెలుగులో గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం దగ్గర నుండి షేక్ నాజర్, గరికపాటి రాజారావుల వరకూ ఎంతోమంది అభ్యుదయ రంగస్థల కార్యకర్తలను పేర్కొనవచ్చు కానీ వర్తమానంలో ఆ చింతనాత్మక వారసత్వాన్ని కొనసాగించడంలో మనమెక్కడున్నామనేదే అసలు ప్రశ్న. దేశంలోని కొన్ని రాష్ట్రాలలో కనీసం ప్రయోగాత్మక ప్రయత్నాలైనా జరుగుతుండగా, తెలుగు రాష్ట్రాలలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. గడిచిన దశాబ్దాలలో సొంతంగా ప్రజాదరణ పొందిన ఒక్క ప్రత్యామ్నాయ నాటకం కూడా రాలేదంటే రంగస్థల రచయితల్లో పేరుకుపోయిన మూస ధోరణులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. 'నేర్చుకోవడం మానేసినవాళ్ళు బోధించడం ప్రారంభించడం ఈ శతాబ్దపు దౌర్భాగ్యం 'అని ప్రఖ్యాత నాటకవేత్త బెర్నార్డ్ షా అన్నాడు.

ఉన్న కొద్దిమంది కళాకారులు, రచయితలు కూడా అవార్డుల కోసమే రాసే మూసకూ, వేరే భాషల్లో జరుగుతున్న ప్రయత్నాల్ని పనిగట్టుకుని ప్రచారం చేస్తూ సుఖాలకి అలవాటు పడిన భాషకూ మాత్రమే పరిమితం అయ్యారు. కులతత్వం, మతోన్మాదం, పురుషాధిక్యత తాండవిస్తోన్న యాంత్రిక సమాజంలో మానవీయ తాత్విక స్పృహను ప్రవేశపెట్టగల సత్తా సాంస్కృతిక రంగానికే ఉంది. అందుకోసం, అణగారిన వర్గాల నుండి దళిత బహుజన ఆదివాసీ మైనారిటీ, స్త్రీల నుండి ఈ 'సారస్వత స్పృహ' అభివృద్ధి కావలసిన అవసరం ఎంతైనా ఉంది. వామపక్ష, ప్రగతిశీల, ప్రజాతంత్ర శక్తులు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న నూతన కళా తాత్విక ధోరణులను పనికట్టుకుని ప్రత్యేకంగా అధ్యయనం చేయడం తక్షణావసరం. అనేక అవాంఛనీయ సంక్షోభాల నడుమ కొట్టుమిట్టాడుతున్న సగటు మనిషికి సాంస్కృతిక రంగం అండగా నిలవాలి. రైతులు, విద్యార్థులు, దళిత బహుజనులు, మహిళలు, ఇతర పీడిత సమూహాలంతా కార్పొరేట్ సినిమాల ప్రచారం, అమానవీయ ద్వేషపూరిత, కుతంత్ర టీవీ సీరియళ్ళ మాయలోంచి బయటపడి ఐక్యంగా ప్రత్యామ్నాయ కళా ప్రక్రియలని అభివృద్ధి చేసుకోవాలి. స్పష్టమైన నిర్మాణాత్మకత కలిగిన ప్రత్యామ్నాయ రంగస్థల వేదికల దిశగా అది జరిగినపుడే ఒక విశాలమైన ప్రత్యామ్నాయ కళా రూపకంగా నాటకరంగం బలోపేతం అయ్యే అవకాశం ఉంది.

# మద్యం ఏరులై పారుతుంది



మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరమని చెబుతుంటారు మేధావులు.కానీ చెప్పేవారిలో కూడా మద్యానికి బానిసలైనవారు చాలనే ఉన్నారు.మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష అని ,డ్రంకన్ డ్రైవ్ కేసు నమోదు చేస్తామని ఆదేశాలు జారీచేస్తుంది ప్రభుత్వం. కానీ మద్యం విక్రయ కేంద్రాపై నిఘా పెట్టకపోవడం విడ్డూరం. ఇదంతా ప్రభుత్వ కనుసన్నల్లోనే జరుగుతున్న ప్రక్రియ. మద్యం అనేది ఒక ద్రవరూప మత్తుపదార్థం.దీన్నీ సేవించని వారు,ఇష్టపడని వారు నేటికాలం లో చాలా అరుదుగా కనిపిస్తుంటారు.ఈమద్యం ఎంత అమ్ముడుపోతే అంతా ఆదాయం ప్రభుత్వానికి అందుతుంది. రాష్ట్ర ఖజానా శాఖకు అధిక మొత్తంలో రాబడి రాగల వనరులు ఏవైనా ఉన్నాయా అంటే అందులో ముందు వరుసలోనిది ఈమద్యం అమ్మకం.ఈరోజుల్లో మద్యం సేవించడం అనేది రోజువారి కార్యకలాపాల్లో ఒకటిగా మారిపోయింది. గత కొన్ని సంవత్సరాల క్రితాన్ని పరిశీలించినట్లయితే బంధు–మిత్రులు కలిసినప్పుడు గానీ, పండుగ–పబ్బాలు జరిగినప్పుడు గానీ కేవలం పెద్దమనుషులు మాత్రం సేవించి అతిథి మర్యాదలు జరుపుకునే వారు. అదికూడా ప్రకృతిలో లభించే ఈతకల్లు, తాటికల్లు, ఇప్పపువ్వ సారాయి వంటివి తాగే వారు. ఈరోజు పట్టణీకరణ పెరగడం, రియలెస్టేట్ పెరగడం,వ్యవసాయం తగ్గడం, కులవృత్తులు తగ్గిపోవడం వల్ల ప్రకృతిని నాశనం చేస్తున్నారు. వాటివల్ల ఈతచెట్లు, తాటిచెట్లు, ఇప్పచెట్లు కంటికి కనబడకుండా పోయినవి. సహజసిద్ధమైన ఈతకల్లు, తాటికల్లు, ఇప్పపువ్వ సారాయి జాడ లేకుండా పోయినవి.అదే అదునుగా చూసుకొని కృత్రిమైన రసాయనాలతో చేసిన మద్యానికి అలవాటు పడ్డారు ప్రజలు. ఈమద్యం అమ్మకాలు అనేవి ఎక్కడో పట్టణప్రాంతాల్లో అక్కడక్కడా కనిపించేవి.మారుతున్న కాలంలో మద్యం దుకాణాలకు అడ్డులేదు.వీటి సంఖ్య మాటల్లో చెప్పలేని స్థితి నెలకొంది. విచ్చలవిడిగా, ఎవడుపడితే వాడు,ఎక్కడ బడితే అక్కడ,గుడి,బడి అనే బేధం లేకుండా మద్యం దుకాణాలు పుట్టుకొస్తున్నాయి.బతకడానికి "ఇదొకమార్గం"గా ఎంచుకున్నారు మద్యం విక్రయ వ్యాపారులు. ఏఊరికెళ్ళినా, ఏప్రాంతానికెళ్ళినా గతంలో దేవాలయాలు దర్శనమిచ్చేవి. కానీ నేడు "ఎక్కడికెళ్ళినా అక్కడ నేనున్నాను" అంటూ దర్శనమిస్తున్నాయీ మద్యం దుకాణాలు.ఏఊరిలో ఎన్ని మద్యం దుకాణాలు నడుస్తున్నాయి, ఎంత మంది దినచర్యలో ఇది కొనసాగుతుంది అనేది ఆఊరి పెద్దలకు,విద్యావంతులకు, యువకులకు, పండితులకు,సమీపంలో ఉన్న పోలీసు సిబ్బందికి కూడా తెలుసు.కానీ ఎవరికీ పట్టనట్లు వ్యవహరిస్తుంటారు. అంతా తెలిసి కూడా ఏమితెలియనట్లు "ఎవరికివారే యమునా తీరే"అన చందంగా ఉంది నేటి పౌరుల తీరు.ప్రతీ గ్రామంలో చదువుకున్న విద్యావంతులు ఉన్నారు. ఉద్యోగులు ఉన్నారు. మేధావి వర్గం ఉంది.కానీ ఎవరూ చక్కదిద్దని పరిస్థితి. ఎవరిమాట ఎవరు వినని స్థితిలో,సమాజం తాగుబోతుల వ్యవస్థగా మారుతుంది కళ్ళముందరనే.ఇలానే జరిగితే రేపటికి యువత పరిస్థితి ఏంటి అనే సందేహం కలుగక తప్పదు. ఇలాంటి సమయంలో సమాజంలో ఏంజరుగుతుంది? సమాజం ఎటుపోతుంది? సమాజంలో మనపాత్ర ఏంటి? అని ఆలోచించే నాథుడు కరువయ్యాడు."గుంపులో గోవిందా"అన్నట్టుగా ఒకరిని చూసి మరొకరు తాగుడుకు బానిసలవుతున్నారు.

గ్రామాలు మద్యం విక్రయకేంద్రాలుగా మారుతున్నాయి. అడ్డూ–అదుపు లేకుండా, చిన్న–పెద్ద అనే వయో బేధం లేకుండా పొద్దున సూర్యోదయం మొదలుకొని అర్ధరాత్రి12గంటల వరకు యథేచ్ఛగా తాగుతున్నారు మద్యం ప్రియులు. ఇలా తాగినమైకంలో భార్యా–పిల్లలతో,అమ్మా–నాన్నలతో గొడవలకు దిగుతున్నారు. కొందరైతేఏకంగా ప్రాణాలు తీస్తున్నారు. సంసారం రోడ్డుపాలవుతుంది.తాను ఏమి చేస్తున్నాడో తనకే తెలియని స్థితిలో కాలం గడుపుతున్నారు మద్యం ప్రేమికులు. గతంలో తాగే ఈతకల్లు, తాటికల్లు, ఇప్పపువ్వ సారాయి వల్ల మనుషులలో స్నేహ బంధాలు పెరిగేవి.నేటి రసాయనాలు కలిసిన మద్యం సేవించడం వల్ల మనిషికి–మనిషికి అంతరాలు పెరుగుతున్నాయి. ఒకరినొకరు పట్టించుకోకుండా పోతున్నరు. మద్యానికి బానిసలుగా బతుకుతున్నారు.సఖ్యత, సహనం కోల్పోతున్నారు. విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నారు. కరమృగాలుగా మారుతున్నారు. ఈవింతపోకడలతో సాటిమనిషి జీవితాన్ని కోల్పోతుంటే నేటి యువత చూస్తున్నారే తప్ప దానికి కారణమైన మద్యం విక్రయ కేంద్రాలను అరికట్టలేక పోతున్నారు.

భావిభిరతపౌరులు,రేపటి భారతావనికి మార్గదర్శకులు,దిశానిర్దేశకులైనటువంటి యువకులు అచేతన స్థితిలో ఉంటే ఏంలాభం.దేశంలో మార్పు జరగాలంటే మేధాసంపత్తి గల నలుగురు యువకులు చాలుఅని చెప్పిన''స్వామి వివేకానంద'' మాటలు ఎవరు అమలు పరుస్తున్నారు. అక్రమ మద్యం విక్రయకేంద్రాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రధానంగా యువకులపైన ఉంది.గ్రామాలను మద్యం రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కూడా యువతపైన ఉంది. ఈరోజు యువత సమాజంలో ఏంజరిగినా నాకెందుకులే?ఏవడికేమైతే నాకేంటి?అనే వింతధోరణితో ముందుకెళుతుంది.కానీ సమాజంలో మార్పు కొరకు అడుగులేస్తలేదు.''ఈవింత ధోరని దేశాభివృద్ధికి గొడ్డలిపెట్టు".తన అభివృద్ధి తోపాటు, తన చుట్టూ ఉన్న సమాజాన్ని చైతన్యపరచడం,సమాజశ్రేయస్సుకు పాటుపడడం యువత యొక్క ప్రధాన బాధ్యత. చదువుకున్న యువకులు, యువజన సంఘాల నాయకులు అక్రమ మద్యం విక్రయాలు అరికట్టడానికి నడుం బిగించాలి.గ్రామాల్లో గ్రామప్రజలను ఒక దగ్గర చేర్చి వారికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సమాజం, జీవన స్థితిగతులు, క్రమశిక్షణ,ఆచార వ్యవహారాలు వంటి వాటిపై అవగాహన కల్పించాలి.తాగడం వల్ల ఏం జరుగుతుంది, ఎంత ప్రమాదం జరుగుతుంది, ఎంత నష్టం జరుగుతుంది, సంబంధ–బాంధవ్యాలు ఏమవుతున్నాయి అనే విషయాలపై అవగాహన కల్పించాలి. యువకులందరూ ఏకతాటిపైకి వచ్చి మద్యం విక్రయ కేంద్రాలు ఎందుకు పెరుగుతున్నాయి. వీటికి నివారణోపాయాలు ఏంటీ అని చర్చించుకొని ప్రజలకు తెలియపరచాలి. విద్యావంతులు,యువకులు ఇలాంటి ఆలోచనలు చేయలేకపోతున్నది కనుకనే ప్రజలు తాగుడుకు బానిసలవుతున్నారు. కావునా యువకులారా! విద్యావంతులారా! అక్రమ మద్యం విక్రయకేంద్రాలను అరికట్టడానికి ఒక ఉద్యమ ప్రాతిపదికగా ముందుకెళ్ళండి.దీనిని ఒక సవాలుగా స్వీకరించండి.ప్రతి పల్లెనూ మద్యం రహిత గ్రామంగా నిర్మించండి. యువత అనుకుంటే సాధించలేనిది లేదు.ప్రయత్నించండి. సమాజం అభివృద్ధికి పాటుపడండి. సమాజాన్ని చైతన్య పరచండి.సమాజం మేలును కోరుకోండి.నీవొక్కడివి బాగుడి నీచుట్టూ ఉన్న సమాజం అంధకారంలో ఉంటే నీ విజ్ఞతకు విలువలేదు. సమాజం పై ఒక కన్నేయండి.ఈవిషయంలో ప్రభుత్వం కూడా కళాబృందాలను ఏర్పాటు చేసి నెలకు ఒకసారి, ఆట ,పాట ,నాటికలతో ,ప్రజలను చైతన్య పరచాలి. క్రమంగా ప్రజలను మద్యం వ్యతిరేకులుగా మర్చాలి.అక్రమ మద్యం విక్రయకేంద్రాలను అరికట్టడంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

**మాసని వెంకటయ్య**
**(ఉస్మానియా తెలుగు రచయితల సంఘం సభ్యుడు)**
**చరవాణిబీ9000097365**

# మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత బంద్

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమనిఅప్పారావు




**బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి :** మోడీ ప్రభుత్వం కార్మిక ,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు బాపట్ల పట్టణంలోరైతు, కార్మిక సమన్వయ కమిటీల ఆధ్వ ర్యంలో భారత బంధు విజయవంత గా నిర్వహించటం జరిగింది. బ్యాంకులు ,ఎల్ఐసి, విద్యాసంస్థలు ,పోస్టాఫీసు తదితర సంస్థలు మూసి వేయడం జరిగింది . బస్టాండ్ నుండి బిఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమనిఅప్పారావు మాట్లాడుతూ గత నూట ఇరవై రోజులుగా రైతులు ఢిల్లీ సరిహద్దు ప్రాంతాల్లో లక్షలాదిమంది రైతులు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలని ఆందోళన చేస్తుంటే సమస్య పరిష్కారం చేయకుండా ఉ ద్యమాన్ని అణచివేసేందుకు కుట్రచేస్తుందని విమర్శించారు. లాభాలలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు అమ్మివేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, విభజన హామీ లు అమలు చేయకుండా దగాచేసిందని అన్నా రు. అనేక మంది త్యాగాల ఫలితం గా సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పోస్కోకంపెనీ కి అమ్మివే యటం దుర్మార్గమని అన్నారు. సిఐటియు డివిజన్ అధ్యక్షుడు బి.తిరుమల రెడ్డి మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీనాయకులు శీలం సాగర్ మాట్లాడుతూ వ్యవసాయ నల్ల చట్టాలు, విద్యుత్ బిల్లు-2020 వెంటనే ఉ పసంహరించుకోవాలని, వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర లను చట్టబద్దంచేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకు లు నూతలపాటి కోటేశ్వరరావు, ని ఐ టి య ు సా య క ు లు జి.పూర్ణచంద్రరావు మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆటో వర్క ర్స్ నాయకులు యం.బుచ్చిరాజు ,వై.శ్రీనివాసరావు, జంగం శామ్యూల్, కె.రవికిరణ్ ,కె.నాగేశ్వరరావు,కె.కోటేశ్వరరావు, కె.రత్న బాబు, నన్నంకోటేశ్వ రరావు.ఇ మాం సాహెబ్,.ఖాసిమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనేపూడి దేవరాజ్ ,ఒంగోలు రాబర్టు , మేరుగామహేష్ బాబు, శ్రీవల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నకరికల్లులో ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన





**నకరికల్లు. ప్రజాపాలన ప్రతినిధి :** మండల కేంద్రమైన నకరికల్లు మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మికుల రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఎంఐఎం పార్టీ సిపిఐ సిపిఎం ప్రజా వేదిక ఎమ్మార్పిఎస్ మరియు వామపక్షా ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి అద్దంకి నార్కెట్పల్లి రాష్ట్ర రహదా రిపై బంద్ నిర్వహించి నిరసన తెలపడం జరిగింది ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ నాయకులు షేక్ మౌలా మాట్లాడుతూ కొత్తగా ఏర్పా టు చేసిన మూడు వ్యవసాయ చట్టాలను విద్యుత్ బిల్లు 2020 ను విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీక రణ వ్యతిరేక మరియు బ్యాంకుల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వామప క్షాల ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించడం జరిగిందని అదేవి ధంగా సమైక్యాంధ్ర ప్రజల పోరాట ఫలితంగా విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగంలో స్థాపించబడినది విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరు తో సాగిన ఉద్యమంలో 32 మంది ప్రాణత్యా గాలు చేశారని సొంత గనులు లేకపోయినా ఉత్పత్తి పెంచు తుందని ఇటువంటి విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయటం చాలా దారుణం అని ఆయన అన్నారు అదేవిధంగా దేశానికి అన్నం పెట్టే రైతన్నను భూములకు దూరం చేసే వ్యవసాయ చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి టి హను మాన్ శాస్త్రి మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడు లను రూపొందిం చారని కార్మిక సంఘాలను సంప్రదించ కుండానే విధి విధానాలు ప్రకటిం చారని ఎనిమిది గంటల పని దినా లు రద్దు చేశారని కనీస వేతనాలు గురించి ప్రస్తావన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ ఇలాంటి సమస్యలపై ప్రజలకు ఎంతో నమ్మకాలు ఉ న్నాయని వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని నిర్ణయించారని ఆయన అన్నారు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుతున్న దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ప్రతిరోజు పెంచుతు న్నారని ఆయిల్ ధరలు పెరగటం నిత్యవసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం అవుతుందని దేశ భవిష్యత్తు తో ముడిపడి ఉ న్నాయి విధానాలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలి అని రైతాంగాన్ని కాపాడుకోవాలని నిత్యవసర వస్తు వుల చట్టాలని కాపాడుకోవాలని లేనిపక్షంలో మిత్రపక్షాలు ఆధ్వర్యం లో ఇంకెన్నో ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈ ఊరి లక్ష్మారెడ్డి సిపిఐ మండల కార్యదర్శి సంగులు వెంకటేశ్వర్లు పిడిఎం నాయకులు షేక్ మస్తాన్ వలి ఎం సిపిఐ యు నాయకురాలు కుమారి ఎమ్మార్పీ ఎస్ నాయకులు ఆగస్టు ఎం ఎంఐఎం పార్టీ నాయకులు షేక్ సైదా ఈ సుబ్బు. షేక్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు

# కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం : ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి









**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** నరసరావుపేట పట్టణం నందు 5 వ వార్డులో "గడప గడపకు వైఎస్సార్ " కార్యక్రమం నిర్వహించిన శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . గురువారం వార్డులో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనకు జేజేలు పలుకుతున్న రని,ప్రతి ఇంటికి కనీసం 2 ప్రభుత్వ పథ కాలు అందుతున్నాయని అన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్క పేద కుటుంబం సంతోషంగా ఉందని, ప్రభుత్వ పాలన గుర్చి మహిళలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . వాలంటీర్ల వ్యవస్థ వచ్చిన తరువాత ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు నేరుగా పారదర్శకంగా అందుతున్నాయని, ఇటువంటి సుభిక్షమైన పాలన వలనే తాజాగా జరిగిన పంచాయితీ, మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు అఖండ విజయం అందించి దీవించారని అన్నారు. కుల,మత, ప్రాంత,పార్టీ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్నాము. చరిత్రలో ఇదివరకె న్నడూ ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు మన నవ యువ ముఖ్యమంత్రి వై యెస్ జగన్మోహన్ రెడ్డి . రాబోయే తిరుపతి ఎన్నికల్లో 5 లక్షల మెజారిటీతో వైసీపీ గెలవబోతుంది. ఇంకో 30 ఏళ్ల వరకు జగన్మోహన్ రెడ్డి కి తిరుగులేదని అన్నారు.

## నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** ఏపిసిసి అధ్యక్షుడు సాకే శైలజ నాథ్ ఆదేశాల మేరకు నరసరావుపేట డీసీసీ అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రతి పక్షాలు ,విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి వారు ఇచ్చిన పిలుపు మేరకు భారత్ బంద్ కార్యక్రమం నిర్వహిం చినారూ.ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంతో కష్ట పడి లక్షల కోట్ల విలువైన వందలాది ప్రభుత్వ రంగ సంస్థలను నిర్మించి సామాన్య ప్రజల బాగు కొరకు స్థాపిస్తే, నేటి %దీజీపీ% ప్రభుత్వం నేతృత్వం వహిస్తున్న మోడీ నిరంకుశత్వ నిర్ణయాల వల్ల ప్రయివేటి కరణ అనే అంశాన్ని ముందుకు తీసుకు వచ్చి తమ ఆర్థిక స్నేహితులకు లాభాలు చేకూర్చే విధంగా అంబానీ,అధానీ వంటి ప్రైవేటు పారిశ్రామిక వ్యక్తులకు ప్రభుత్వ సంస్థలను హస్తగతం చేయాలి అన్న ఉ ద్దేశంతో పెట్రోలు,డీజిల్ ధరలు నిత్యావసర వస్తువుల ధరలు,సామాన్య ప్రజలు జీవించే వీలులేని విధంగా ఈ కేంద్ర ప్రభుత్వ పాలన జఅరుగుతుంది అని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సలర్ ఆర్. శ్రీనివాసరావు ,యూత్ కాంగ్రెస్ నాయకుడు రహిమాన్, ఎస్.సి.సెల్ నాయకులు ఇమ్మాను ఏలు,నాగేంద్ర,కొండలు, బక్క బ్రహ్మయ్య, నటరాజ్, దేవానంద్, రహీమన్,మోహన్,తదితరులు పాల్గొన్నారు .

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## : ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్

**నందిగామ, మార్చ్ 26 ప్రజాపాలన ప్రతినిధి :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ సభ్యులు ,వార్డు ఇన్చా ర్జి లతోనంది గామ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ కౌన్సిల్ సభ్యులు ,వార్డు ఇంచార్జ లతో శాసన స భ్యుడు మొండితోక జగన్ మోహన్ రావు ప్రత్యేక స మావేశం నిర్వహించారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ,ప్రభుత్వా నికి మంచి పేరు తీసుకురావాలని ,నందిగామ మున్సి పాలిటీలో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కౌ న్సిల్ సభ్యులు ,వార్డు ఇంచార్జ్ లు పని చేయాలని సూచించారు ,అదేవిధంగా ప్రతిరోజు ప్రజలకు అందు బాటులో ఉంటూ ,ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా



,దానితోపాటు ఆయా వా ర్డుల్లో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను ,అ భివృద్ధి పనులను గుర్తించి మున్సిపాలిటీ దృష్టికి తీ సుకువచ్చి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారమే ధ్యే యంగా పనిచేయాలన్నారు ,పట్టణంలోని 20 వార్డు ల్లో అభివృద్ధి పనులకు పెద్దఎత్తున నిధులు కేటాయి స్తామని ,రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో తాగునీరు సమస్యపై దృష్టి సారించామని ,వాటర్ పైప్ లైన్ పనులతోపాటు మునేటి వాటర్ స్కీమ్ రిపేరు పనులను కూడా త్వరిత గతిన పూర్తి చేస్తున్నట్లు తెలిపారు ,ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ ,కౌన్సిల్ సభ్యులు ,పట్టణ వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

- వైఎస్సార్ కిశోర బాలవికాసం అవగాహన
- సదస్సులో మహిళా పోలీసుల వెల్లడిలి



**కారంపూడి, ప్రజాపాలన ప్రతినిధి :** పట్టణం లో నీ కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో వైఎస్సార్ కిశోర బాలవికాసం అవగాహన కార్యక్రమం కారంపూడి మండల మహిళా సంరక్షణ సంరక్షణ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాల బాలికల హక్కులు బాల బాలికల విద్య పిల్లలు వారి సంరక్షణ వ్యక్తిగత పరిశుభ్రత బాల్య వివాహాలు పిల్లల అక్రమ రవాణా మరియు ఆడ పిల్లల ఎదుగుదల . బాలకార్మిన వ్యవస్థ నిర్మూలన .సమాజంలో స్వయం సహకార బృందాల పాత్ర. మరియు మానసిక ఒత్తిడిని తట్టుకొనుట ముఖ్యంగా ప్రతి ఒక్క బాలబాలికలకు భారతదేశ సంస్కృతి సాంప్రదాయ తుల పద్ధతులు దేశం కోసం మనవంతు బాధ్యతలు ప్రస్తుత సమాజంలో మన పొరుగు వారికి తోడ్పాటు అందించడం లాంటి వాటి పై ఈ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కారంపూడి మండల మహిళా సంరక్షణ కార్యదర్శులు (మహిళా పోలీసులు .) శోభారాణి. తరమేశ్వరి. రమాదేవి. నాగమణి. తదితరులు పాల్గొన్నారు

# ప్రజలలో క్షయ వ్యాధి గురించి అవగాహన

## డాక్టర్ పాతూరి సిద్దార్థ



**బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి :** గుంటూరు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రజలలో క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించుటకు ఈ రోజు బాపట్ల లో క్షయ నిర్మూలన అంశం పై కళాజాత బృందం స్థానిక గడియార స్తంభం వద్ద టీబి వ్యాధి లక్షణాలు, ప్రభుత్వ వైద్యశాలల్లో నిర్ధారణ పద్ధతులు , ప్రభుత్వం అందచేసే విలువైన మందులు, క్షయ నిర్ధారణ ఐతే పౌష్టికాహారం కోసం నెలనెలా రోగికి ప్రభుత్వం అందచేసే ప్రోత్సాహక పారితోషికము గురించి విపులంగా కళాత్మకంగా జానపద బుర్రకథ రూపంలో వివరించిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ పాతూరి సిద్దార్థ, బాపట్ల క్షయ యూనిట్ సూపర్వైజర్ మేరీ మిట్టల్డ్, టీబి హెచ్ వి ధనుంజ్యారావు, క్షయ నిర్ధారణ టెక్నీషియన్ సత్యంరాజు పాల్గొన్నారు.

## "జిల్లా కేటాయింపును ముందు ప్రకటించండి తరువాతే మున్సిపల్ వార్డుల్లో ఏకగ్రీవాలు".గంటా అంజి బాబు



**బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి :** జిల్లా కేటాయింపును ముందు ప్రకటించండి తరువాతే మున్సిపల్ వార్డుల్లో ఏకగ్రీవాలు. బాపట్లను జిల్లా కేంద్రం గా చేస్తే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతినీ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ని చేస్తుంది అని గంట తన అభిప్రాయం ను వ్యక్తం పరచారు . జిల్లా కేంద్రం ప్రకటన లులో కాకుండా చేసి చూపిస్తేనే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలు ను ఒప్పుకొంటుది. లేదంటే అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది అని బాపట్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జ్ గంటా అంజిబాబు పేర్కొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్



**చందర్లపాడు, మార్చి26 ప్రజాపాలన ప్రతినిధి :** చందర్లపాడు గ్రా మంలోని స్థానిక కార్యాలయంలో ముఖ్యమంత్రి సహా యనిధి(సిఎంఆర్ఫ్) నుండి మంజూరైన చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు దివంగత ముఖ్యమంత్రి వై. యస్.రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టా రని ,ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ని ని ర్వీర్యం చేసిందని తెలిపారు ,తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్ అధికారం చేపట్టాక ఆరోగ్యశ్రీకి పూర్వ వైభవం తీసుకురా వడం తో పాటు మూడు రాష్ట్రాల్లో ఆరోగ్యశ్రీ వర్తించేటట్లు చర్యలు తీసుకున్నారన్నారు.ముఖ్యమంత్రి వై.య స్.జగన్ మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి అధిక ప్రాధా న్యం ఇస్తున్నారని పేర్కొన్నారుఅంతే కాకుండా మరో అడుగు ముందుకేసి వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఉచిత వైద్యం అందించేలా సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు.చందర్లపాడు మండల పరిధిలో 20 మంది లబ్ధిదారులకు సుమారు తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల రూపాయల(9,77,000/- )చె క్కులను ఎమ్మెల్యే అందజేశారు.





# నరసరావుపేట పట్టణంలో భారత్ బంద్ సంపూర్ణం

**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక సంఘాలు పిలుపుమేరకు భారత్ బంద్ నరసరావుపేట పట్టణంలో శుక్రవారం సంపూర్ణంగా జరిగింది తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి ఆర్టీసీ బస్సులు,వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పోస్టల్ కార్యాలయం,ఆయా బ్యాంకులు, అన్ని వ్యాపార సంస్థలు, అన్ని వాణిజ్య సంస్థలు, వివిధ విద్య సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి భారత్ బంద్ కు పూర్తి స్థాయిలో సహకరించారు ఈ భారత్ బందుకు సిపిఎం, సిపిఐ,ఎం.ఐ.ఎం, టిడిపి, పి.డి. ఎం, వివిధ రాజకీయ పక్షాలు ప్రత్యక్షంగా పాల్గొని భారత్ బంద్ ను జయప్రదం చేయడానికి పూర్తి స్థాయిలో సహకరించాయి ఈ బంద్‌కు సంబంధించి నరసరావు పేట మున్సిపల్ కార్యాలయం నుండి కార్మిక కర్షక వివిధ రాజకీయ పార్టీల భారీ ప్రదర్శన పట్టణంలో జరిగింది భారత్ బంద్ ప్రదర్శనలో సి.ఐ.టి.యు, ఏ.ఐ.టి.యు.సి అనుబంధ కార్మిక సంఘాలు, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు, రైతు సంఘాల నాయకులు,వివిధ సంఘాల కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నరసరావుపేట పట్టణంలో ప్రధాన విధులలో భారత్ బంద్ భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు సి.ఐ.టి.యు. రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ముజఫర్ అహమ్మద్, సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జెఏసి రాష్ట్ర కన్వీనర్ యన్ కె. జిలానిమాలిక్ అగ్ర భాగాన నిలబడి మున్సిపల్ కార్యాలయం గాంధీ విగ్రహం నుండి బ్యాంక్ స్ట్రీట్ మీదుగా పల్నాడు రోడ్డు,గడియార స్తంభం సెంటర్,శివుడు బొమ్మ సెంటర్, మల్లమ్మ సెంటర్ వద్ద భారీ మానవహారాన్ని నిర్వహించి మున్సిపల్ కార్యాలయం మీదుగా సబ్ కలెక్టర్ ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం బంద్ సభ నిర్వహించారు ఈ సభలో మూడు వ్యవసాయం నల్ల చట్టాలను రద్దు చేయాలని, కేంద్ర విద్యుత్ బిల్లు 20 20 రద్దు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని,అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్న పెట్రోల్,డీజిల్, వంటగ్యాస్, వంట నూనెలు,చిరు ధాన్యాలు, ఆహారధాన్యాల ధరలు తగ్గించాలని, ప్రభుత్వ సంస్థలను కాపాడాలని, ప్రభుత్వ రంగలలో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని, వక్తలు డిమాండ్ చేశారు ఈ భారత్ బంద్ లో ఎన్జీవోస్ నరసరావుపేట అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, నాగేశ్వర రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సెక్రెటరీ అనుమోల లక్ష్మేశ్వర రెడ్డి, యమ్.ఐ.యమ్ నాయకులు మస్తాన్ వలి,కరిముల్లా, నరసరావు పేట టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ చదల వాడ అరవింద్ బాబు,టీడీపీ రాష్ట్ర రైతు కార్యవర్గ సభ్యులు గొట్టిపాటి జనార్దన్ బాబు,టీడీపీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమి రామిరెడ్డి,అఖిల భారత వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు నాగేశ్వరరావు, టిడిపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లి ఆంజనేయులు,టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, టీడీపీ నాయకులు మన్నన్ షరీఫ్, హనుమంతరావు,ఎల్.ఐ.సి ఏజెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవూ రి మస్తాన్ రెడ్డి, ఏ.ఐ.టి.యు.సి జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు, పశ్చిమ గుంటూరు జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు కామినేని రామా రావు,సి.ఐ.టి.యు నరసరావుపేట మండలం కార్యదర్శి షేక్ శిలార్ మసూద్,ఏ.ఐ.టి.యు.సి నరసరావు పేట ఏరియా కార్యదర్శి వైదన వెం కట్, పిడిఎం జిల్లా నాయకులు నల్ల పాటి రామారావు, రామకృష్ణ, కొం డలు, యు.టి.ఎఫ్, ఎస్టియు నాయ కులు వై సుందర్ రావు, షేక్ కరీము ల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి రాజు, ఏ సాల్మన్, టి మల్లయ్య, వై యోహాన్, పిట్ట ఏసు, వీర కుమార్, నరసింహారావు, షేక్ చిన్న అల్లాబక్షు, డేవిడ్,శేఖర్, జకరయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కాను కోటిరెడ్డి, కొమ్ముల సురేష్, పీ మస్తాన్ వలి,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి తాళ్లూరి పెద్దిరాజు, కొమ్ముల నాగేశ్వరరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు కె పి జే మెటిల్డా దేవి, బి నిర్మల, సాయి కుమారి, హెల్డా ఫ్లారెన్స్, విద్యుత్ రంగనాయకులు సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, వెంకట్, మెడికల్ రిప్రజెంటేటివ్ నాయకులు గురునాథం, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యవతి, నీరాజకుమారి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు పి పూర్ణచంద్రరావు, జన విజ్ఞాన వేదిక గుంటూరు జిల్లా నాయకులు బోన్, సీపీఎం నరసరావుపేట రూరల్ కార్యదర్శి యమ్. అంజెనియులు,ఉపాధ్యాయ సంఘాల సభ్యులు అబ్దుల్ హరిరా, సీపీఐ సీనియర్ నాయకులు షేక్ బుడే సాహెబ్, ఎల్.ఐ.సి ఏజెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవూరి మస్తాన్ రెడ్డి, సి.ఐ.టి.యు పశ్చిమ గుంటూరు జిల్లా ట్రెజరర్ డి.శివకుమారి,తదితరులు నాయకత్వం వహించారు ఈ ర్యాలీ లో గాంధీ వేషధారణ వేసిన బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి జీ తిరుపతయ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు

# దినకరన్‌కు ఈ సారి కష్టమే



**చెన్నై, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) :** టీటీవీ దినకరన్ తన గెలుపు మీదనే భయపడుతున్నట్లుంది. ఆయన గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఆర్కే నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అప్పట్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అన్నాడీఎంకే, డీఎంకేలను చిత్తుగా ఓడించారు. బీజేపీకి అయితే డిపాజిట్లు కూడా దక్కలేదు. అలా ఆర్కే నగర్ నుంచి గెలిచిన టీటీవీ దినకరన్ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ కొత్త పార్టీని స్థాపించారు.ఆర్కేనగర్ గతంలో అన్నాడీఎంకే అధినేత్రి జయలలిత పోటీ చేసింది. అమ్మ నియోజవర్గంగా దానికి పేరు. చెన్నై నగరంలో ఉండే ఆర్కే నగర్ నియోజకవర్గంలో అప్పట్లో దినకరన్ గెలుపునకు అనేక కారణాలున్నాయంటున్నారు. పళని పాలన పట్ల ప్రజలకు తెలియకపోవడం, శశికళ జైలుకు వెళ్లిందన్న సానుభూతి ఎక్కువగా ఉండటంతోనే ప్రజలు దినకరన్ వైపు మొగ్గు చూపారు. అయితే గెలిచిన నాటి నుంచి దినకరన్ ఆర్కే నగర్ నియోజకవర్గాన్ని పెద్దగా పట్టించుకోలేదు.ఆర్కే నగర్ లోని సమస్యల పరిష్కారానికి కూడా దినకరన్ ప్రయత్నించలేదు. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ఎమ్మెల్యేలను ఆకర్షించే ప్రయత్నం చేయడంతో పళనిస్వామి నిధులను కూడా ఆర్కే నగర్ కు కట్ చేశారంటారు. దీంతో పాటు సొంత పార్టీ అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ను బలోపేతం చేయడంపైనే దినకరన్ ఎక్కువగా దృష్టి పెట్టారు. దీంతో ఈసారి ఆయన ఆర్కేనగర్ లో పోటీ చేస్తే గెలుపు అవకాశాలు కష్టమని భావించారు.కరోనా సమయంలోనూ దినకరన్ ఆర్కే నగర్ ప్రజలకు అండగా ఉండింది లేదు. దీంతో దినకరన్ ఈసారి ఆర్కేనగర్ కాకుండా మరో నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని నిర్ణయించారు. దినకరన్ కోవిల్ పట్టి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. మొత్తం మీద నాలుగేళ్లలో ఆర్కే నగర్ ను పట్టించుకోక పోవడం, ప్రజల్లో అసంతృప్తి ఉన్న కారణంగానే గెలుపునకు భయపడి దినకరన్ నియోజకవర్గాన్ని మార్చినట్లు చెబుతున్నారు

# బెజవాడ తమ్ముళ్ల తన్నులాటలు..

**విజయవాడ, మార్చి 26, (ప్రజా పాలన ప్రతినిధి) :** కార్పొరేషన్ ఎన్నికల్లో డింకీ కొట్టినా బెజవాడ టీడీపీ నేతల్లో మార్పు లేదా? ఐక్యత ఎండమావేనా? పార్టీని చక్కదిద్దేవాళ్లే కరువయ్యారా? అధిష్ఠానం ఎందుకు పట్టించుకోవడం లేదు? కార్యకర్తలు వేస్తున్న ప్రశ్నలేంటి? లెట్స్ వాచ్! బెజవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు టీడీపీకి ఝలక్ ఇచ్చాయి. 2015 ఎన్నికల్లో 38 డివిజన్లు గెలిచి మేయర్ పీఠం అధిరోహించిన తెలుగుదేశం.. ఈ ఎన్నికల్లో 14 డివిజన్లకే పరిమితమైంది. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలు.. అమరావతి అంశం.. బెజవాడలో స్థాన బలం కలిసి వస్తాయని టీడీపీ నేతలు ఎన్నెన్నో లెక్కలు వేసుకున్నా.. అవేవీ వర్కవుట్ కాలేదు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు ఎంపీ కేశినేని నాని ఓ వర్గంగా, ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, నాగుల్ మీరాలు మరో వర్గంగా విడిపోయి విమర్శలు చేసుకున్నారు. రోడ్డెక్కేశారు. మేయర్ అభ్యర్థిగా బరిలో దిగిన కేశినేని నాని కుమార్తె శ్వేత వెళ్లి రాజీ చేసుకోవాల్సి వచ్చింది. బుద్ధా వర్గంతో మాట్లాడి మీడియా ముందుకు వచ్చి అంతా ఒక్కటే అని బృందగానం చేసినా అది అతకలేదు. చంద్రబాబు ఎన్నికల ప్రచారానికి వచ్చిన సమయంలో ఎంపీ కేశినేని నాని దూరంగా ఉన్నారు. దీంతో బెజవాడ టీడీపీలో ఐక్యత నేతి బీరకాయలో నెయ్యిలా ఉందని కేడర్ చెవులు కొరుక్కునే పరిస్థితి.మున్సిపల్ ఎన్నికల ఫలితాలు చూశాకైనా నేతల తీరులో మార్పు వచ్చిందా అంటే.. లేదనే చెబుతున్నారు.

టీడీపీ ఓటమికి ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న కారణమని ఆరోపిస్తూ మాజీ కార్పొరేటర్ యేదపాటి రామయ్య వర్గం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టింది. ఇదే సమయంలో వీరిద్దరి ఫోన్ సంభాషణ వైరల్ కావడంతో పార్టీలో చర్చకు కారణమైంది. అసలు ఎన్నికల సమయంలో పార్టీ నేతలు కలిసి పనిచేయకుండా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుని ప్రజల్లో టీడీపీని చులకన చేశారని తెలుగు తమ్ముళు మండిపడుతు న్నారు. ఓవైపు అధికార పార్టీ స్థానిక నేతలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా మంత్రులను రంగంలోకి దించి ఒక్క ఓటు కూడా జారకుండా జాగ్రత్త పడింది. టీడీపీ నేతల వైఖరి వల్ల పార్టీకి పడే ఓట్లు కూడా పడలేదని కేడర్ భావిస్తోంది. ఇప్పుడు కూడా నాయకులు ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా వ్యవహరించడం పార్టీ పెద్దలకు సైతం మింగుడు పడటం లేదట. బెజవాడలో పార్టీ ఓటమిపై సమీక్ష చేద్దామన్న ఆలోచనే ఎవరిలోనూ లేదని చెబుతున్నారు. చంద్రబాబు లేదా పార్టీ పెద్దలు రంగంలోకి దిగి బెజవాడ టీడీపీ నేతలను ఒకచోట కూర్చోబెడితే కానీ ఎవరూ దారికి రాబోరని తెలుగు తమ్ముళ్లు అభిప్రాయపడుతున్నారట. మరోవైపు టీడీపీలో లుకలుకలు తారాస్థాయికి చేరడంతో అధికారపక్షం ఫుల్ హ్యాపీగా ఉందట. పనిలో పనిగా క్షేత్రస్థాయిలో వైసీపీని మరింత బలోపేతం చేసే పనిలో పడినట్టు సమాచారం. మరి.. కీలకమైన విజయవాడలో టీడీపీని గాడిలో పెట్టేందుకు.. నాయకులను దారిలోకి తెచ్చుకునేందుకు పార్టీ పెద్దలు ఎలాంటి మంత్రం వేస్తారో చూడాలి

# 'పక్కా ప్లాన్ ప్రకారమే భూముల్ని కొట్టేశారు'



**తాడేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి :** టీడీపీ నేతలు అసైన్డ్ భూములను పక్కా ప్లాన్ ప్రకారం కొట్టేశారని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..చంద్రబాబు, ఆయన బినామీలు పేదల భూములను చౌకగా కొట్టేశారని, ల్యాండ్ పూలింగ్ నిబంధనలను మార్చి తమ వారికి లబ్ధి చేకూర్చారన్నారని మండిపడ్డారు. అన్యాయాన్ని కప్పి పుచ్చుకోవడానికి స్టింగ్ ఆపరేషన్ అంటూ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏ దళిత సోదరుడైతే చంద్రబాబు మోసం చేశాడని నా దగ్గరకు వచ్చాడో...అతన్ని టీడీపీ మీడియా భయపెట్టి అనుకూలంగా చెప్పించుకుంది. దాన్నో స్టింగ్ ఆపరేషన్ అని చెప్పుకుంటున్నారు . మేమంతా అప్పట్లోనే దళితులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించాము. 1920లో బ్రిటిష్ ప్రభుత్వం వారికి డీకే పట్టాలు ఇచ్చారు. ఆ భూములను కూడా పక్కా ప్లాన్‌గా కొట్టేశారు. Pot, poa చట్టాలను అతిక్రమించి చంద్రబాబు ఏమి చేసాడో స్టింగ్ ఆపరేషన్లో తేల్చాల్సింది. ఇప్పుడు స్టే మీద ఉన్నాడు..మళ్లీ కేసు వచ్చేసరకి ఏదో చేయాలని ఇన్ని డ్రామాలు ఆడుతున్నారు. అసైన్డ్ భూములు అమ్మకూడదు... కొనకూడదు.. మరి ఎలా కొట్టేశారు. మీరు నిజంగా ప్రపంచ స్థాయి రాజధాని కట్టాలని ఉంటే దళితులకు పెద్దపీట వేసి వారి భూములు వారికి ఉంచొచ్చు కదా. రాజధానిలో దళిత సోదరుడు ఉండకూడదని నీచంగా వ్యవహరించిన వ్యక్తులు చంద్రబాబు, నారాయణ బహిరంగ చర్చకు రండి. సైనికులకు ఇచ్చిన భూమి 10 ఎళ్ల తర్వాత సైనికుడి సొంతం అవుతుంది. దాన్ని కూడా చట్టాలని ఉల్లంఘించి మరీ కొట్టేశారు అని ఆళ్ల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు.

# ఏప్రిల్ ఫస్ట్ నుంచి కార్లు, బైకుల మోత

**ముంబై, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) :** ఏప్రిల్ 1 నుంచి కార్లు, టూ?వీలర్ల ధరలు పెరగనున్నాయి. గ్లోబల్‌గా స్టీల్, ప్లాస్టిక్, అల్యూమినియం వంటి ముడిసరుకుల ధరలు పెరుగుతుండడంతో, ఈ భారాన్ని కస్టమర్లకు బదిలీ చేయాలని వెహికల్ తయారీ కంపెనీలు చూస్తున్నాయి. ఇప్పటికే మారుతి సుజుకీ, హీరో మోటోకార్ప్ వంటి పెద్ద సంస్థలు ధరలను పెంచుతామని ప్రకటించాయి. మిగిలిన కంపెనీలు కూడా వీటి దారిలోనే నడిచే అవకాశం ఉంది. ఈ ఏడాది జనవరిలో కూడా కంపెనీలు తమ వెహికల్స్ ధరలను పెంచాయి. మరోవైపు డీజిల్ ధరలు రికార్డ్ స్థాయిలకు చేరుకోవడంతో కంపెనీల ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. ఈ భారాన్ని కూడా కస్టమర్లకు మరల్చాలని చూస్తున్నాయి. .ధరల పెంపు మోడల్స్, వేరియంట్స్‌ను బట్టి వేరు వేరుగా ఉంటుందని మారుతి సుజుకీ ప్రకటించింది. 'ఇన్‌పుట్ కాస్ట్(రామెటీరియల్స్, ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చులు వంటివి) పెరుగుతుండడంతో గత ఏడాది కాలం నుంచి కంపెనీ వెహికల్ ధరలు పెరుగుతున్నాయి. వచ్చే నెల 1 నుంచి ఈ అదనపు ఖర్చులను కస్టమర్లకు బదిలీ చేయనున్నాం' అని మారుతి ఓ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో కంపెనీ తన వెహికల్ ధరలను పెంచింది. ఆ టైమ్‌లో రూ. 34 వేల వరకు ధరలను పెంచింది. నిస్సాన్, డాట్సన్ కార్ల ధరలు ఏప్రిల్ 1 నుంచి పెరగనున్నాయి. 'ఆటో కాంపోనెంట్ల ధరలు పెరుగుతున్నాయి. ఈ భారాన్ని గత కొన్ని నెలల నుంచి కంపెనీనే భరిస్తూ వచ్చింది. ప్రస్తుతం వెహికల్ ధరలను పెంచాలని చూస్తున్నాం. వేరియంట్‌ను బట్టి ధరల పెంపులో మార్పులుంటాయి' అని నిస్సాన్ ఇండియా ఎండీ రాకేష్ శ్రీవాత్సవ అన్నారు. రెనాల్ట్ కూడా తన కార్ల ధరలను పెంచనుంది. ఇన్‌పుట్ కాస్ట్ పెరుగుతుండడంతో ధరలను పెంచక తప్పడం లేదని ప్రకటించింది. ఈ ఏడాది జనవరిలో కూడా కంపెనీ తన కార్ల ధరలను పెంచింది. ఆ టైమ్‌లో సుమారు రూ. 28 వేల వరకు వెహికల్ ధరలను పెంచింది. 'స్టీల్, అల్యూమినియం, ప్లాస్టిక్ వంటి రామెటీరియల్స్ ధరలు పెరుగుతుండడంతో వెహికల్ ధరలను పెంచుతున్నాం' అని రెనాల్ట్ ఇండియా ప్రకటించింది. మిగిలిన కార్ల కంపెనీలు కూడా ధరలను పెంచాలని చూస్తున్నాయి. మరోవైపు డీజిల్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో కంపెనీల ట్రాన్స్‌పోర్టేషన్ కాస్ట్ కూడా పెరుగుతుండడంతో రిటైల్ లెవెల్లో వెహికల్స్ ఖరీదవుతున్నాయి. ట్రాక్టర్లను తయారు చేసే ఎస్కార్ట్స్ కూడా ఏప్రిల్ 1 నుంచి ధరలను పెంచుతామని ప్రకటించింది. 'రామెటీరియల్స్ ధరలు పెరుగుతుండడంతో ఎస్కార్ట్స్ అగ్రీ మెషినరీ(ఈఏఎం) డివిజన్ వచ్చే నెల1 నుంచి ధరలను పెంచనుంది' అని ఓ స్టేట్‌మెంట్‌లో ఎస్కార్ట్స్ పేర్కొంది. కంపెనీలు ఈ ఏడాది వెహికల్ ధరలను పెంచడం ఇది రెండోసారి. జనవరిలో కూడా వెహికల్ ధరలను పెంచాయి గ్లోబల్‌గా మెటల్స్ కొరత నెలకొనడంతో రామెటీరియల్స్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో కంపెనీలు తమ వెహికల్ ధరలను పెంచాలనుకుంటున్నాయి. డీజిల్ ధరలు కూడా రికార్డ్ స్థాయిలకు చేరుకుంటుండడంతో కంపెనీల ట్రాన్స్‌పోర్టేషన్, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ భారాన్ని కస్టమర్లకు బదిలీ చేయాలని చూస్తున్నాయి. కరోనా వలన డిమాండ్ పడిపోయినప్పటికీ కిందటేడాది వెహికల్ ధరలను కంపెనీలు పెంచాయి. బీఎస్4 నుంచి బీఎస్6 నిబంధనలకు మారడంతో ఈ ధరల పెంపును చేపట్టాయి. ముడిసరుకుల ధరలు పెరుగుతుండడంతో తమ బైక్‌లు, స్కూటర్ల ధరలను పెంచక తప్పడం లేదని టూ వీలర్ తయారీ కంపెనీ హీరో మోటోకార్ప్ పేర్కొంది. వచ్చే నెల 1 నుంచి ఈ ధరల పెంపు ఉంటుందని తెలిపింది. కస్టమర్లపై



భారాన్ని తగ్గించేందుకు ఖర్చులు తగ్గించుకునే పనిలో ఉన్నామని పేర్కొంది. 'మోటర్‌సైకిల్స్, స్కూటర్ల ఎక్స్‌షోరూమ్ ధరలలో పెరుగుదల ఉంటుంది. వచ్చే నెల 1 నుంచి ఈ పెంపు అమల్లోకి వస్తుంది' అని హీరో ఓ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. ధరలు ఎంత వరకు పెరుగుతాయో కంపెనీ ప్రకటించలేదు. టూ వీలర్ ధరలు సుమారు రూ. 2,500 వరకు పెరగొచ్చని అంచనా. ఈ పెంపు కూడా మోడల్స్‌ను బట్టి మారుతుంది. తాజాగా ఇంటర్‌సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650 వంటి మోడల్స్‌ను తీసుకొచ్చిన రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా తమ వెహికల్ ధరలను పెంచనుంది.

# నన్ను బలి పశువును చేశారు : వాజే

**ముంబై, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) :** మహారాష్ట్ర రాజకీయాల్లో హీట్ పుట్టించింది పోలీసు అధికారి సచిన్ వాజ్ ఎపిసోడ్.. అయితే, తనను బలిపశువును చేశారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సస్పెండ్ అయిన ఈ పోలీసు అధికారి.. ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ నివాసం వద్ద బాంబులతో పట్టుబడిన వ్యాన్ కేసులో ఇప్పటికే ఆయనను ఎన్ఐఏ అరెస్ట్ చేయగా.. ఏప్రిల్ 3వ తేదీ వరకు కస్టడీకి అప్పగించింది ప్రత్యేక న్యాయస్థానం. వాజ్ నివాసం నుంచి లెక్కలో లేని 62 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్యేక కోర్టుకు తెలిపింది ఎన్ఐఏ. పోలీసు అధికారిగా తనకు కేటాయించిన 30 బుల్లెట్లలో 25 గుర్తించగా.. మరో ఐదు గుర్తించలేనివిగా ఉన్నాయని స్పష్టం చేసింది.. మరోవైపు.. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించిన సచిన్ వాజ్.. నన్ను బలిపశువుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసును తాను కేవలం ఒకటిన్నర రోజులు మాత్రమే పర్యవేక్షించానన్న ఆయన.. తాను చేయగలిగినదంతా చేశాను.. నేను మాత్రమే కాదు క్రైమ్ బ్రాంచ్ అధికారులు అందరూ తమ వంతు కృషి చేశారని.. కానీ, ఈ కేసులో అకస్మాత్తుగా మార్పులు చోటు చేసుకున్నాయని.. మార్చి 13వ తేదీన తానే స్వయంగా ఎన్ఐఏకు వెళ్లానని.. అక్కడే నన్ను అరెస్టు చేసినట్టు కోర్టులో తన గోడును వెల్లబోసుకున్నట్టుగా తెలుస్తోంది. తనను మళ్లీ పోలీసు కస్టడీకి పంపవద్దని ఆయన లిఖితపూర్వకంగా కోర్టుకు కోరినట్టు తెలిపారు. కాగా, సచిన్ వాజ్ రిమాండ్ ఇవాల్టితో ముగిసిన పోగా.. కోర్టులో ప్రవేశపెట్టారు అధికారులు.. మళ్లీ కస్టడీకి అప్పగించాలని కోర్టుకు విన్నవించారు.. దర్యాప్తు సంస్థతో అంగీకరించిన కోర్టు.. ఏప్రిల్ 3వ తేదీ వరకు కస్టడీ మంజూరు చేసింది. అయితే, అంబానీ ఇంటి దగ్గర పేలుడు పదార్థాలు దొరికిన ఎస్‌యూవీని కలిగి ఉన్న మన్సుఖ్ హిరాన్‌తో సంబంధాలున్నందుకు సచిన్ వాజ్‌ను అరెస్టు చేశారు. ఫిబ్రవరి 17 న ఇద్దరూ కలుసుకున్నట్లు తమకు ఆధారాలు దొరికాయని దర్యాప్తు చేస్తున్న అధికారులు చెబుతున్నారు. హిరాన్ వాజ్ కీలను వాహనం యొక్క కీలను అప్పగించినప్పుడు అతను దొంగిలించబడ్డాడు. దర్యాప్తు చేస్తున్న యాంటీ టెర్రర్ స్క్వాడ్ చేత మన్సుఖ్ హిరాన్ మరణానికి వాజ్ ప్రమేయం ఉందని అనుమానిస్తున్నారు. సచిన్ వేజ్ సాక్ష్యాలను నాశనం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించింది ఎన్ఐఏ.. కానీ, నేను ఇప్పటివరకు దర్యాప్తులో సహకరించాను. నన్ను మళ్ళీ పోలీసు కస్టడీకి పంపవద్దు సచిన్ వాజ్ కోర్టుకు విన్నవించుకున్నా.. మరోసారి కస్టడీకి అప్పగించింది

# మాజీ మంత్రి నియోజకవర్గం మార్పు..?



**గుంటూరు, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) :** ఏపీ హోం మంత్రి మేకతోటి సుచరిత సొంత నియోజకవర్గం గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. ప్రత్తిపాడులో టీడీపీకి గత రెండు దశాబ్దాలుగా సమీకరణలు కలిసి రావడం లేదు. ఇక్కడ పార్టీ తరపున గెలిచిన వాళ్లు ఇతర పార్టీల్లోకి జంప్ అయిపోతున్నారు. 2004 వరకు ఇక్కడ పార్టీని నడిపించిన మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య వైసీపీలోకి వెళ్లి తిరిగి పార్టీలోకి వచ్చారు. ఆయన ఓసీ నేత అయినా ప్రస్తుతం పార్టీకి ఎవ్వరూ దిక్కులేక నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కంటిన్యూ అవుతున్నారు. 2009, 2012 ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన కందుకూరు వీరయ్య పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని పార్టీకి దూరంగా ఉంచారు. 2014లో పోటీ చేసి ఏకంగా మంత్రి అయిన రావెల కిషోర్‌బాబుపై కూడా మంత్రిగా ఉండగానే పార్టీలో తీవ్ర వ్యతిరేకత వచ్చేసింది. ఆ తర్వాత ఆయన వయా జనసేన టు బీజేపీలోకి వెళ్లిపోయారు. గత ఎన్నికలకు ముందు ఎన్నో ఆశలతో అప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్‌కు సీటు ఇవ్వగా ఆయన ఎన్నికల్లో ఓడిన వెంటనే ఎమ్మెల్సీ వదులుకుని మరీ వైసీపీకి జంప్ కొట్టేశారు. మళ్లీ టీడీపీ అనాథ అయిపోవడంతో చంద్రబాబు రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్న మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్యకు పార్టీ పగ్గాలు ఇచ్చారు. ఆయన ఆధ్వర్యంలోనే పార్టీ ఇక్కడ స్థానిక ఎన్నికలు ఎదుర్కొంది. ఇదిలా ఉంటే ప్రత్తిపాడు నుంచి ప్రస్తుతం హోం మంత్రి సుచరిత ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమె దశాబ్దంన్నర కాలంగా కాంగ్రెస్, ఆ తర్వాత వైసీపీలో చక్రం తిప్పుతున్నారు. గుంటూరు నగరాన్ని ఆనుకుని ఉన్న ఈ నియోజకవర్గం ఒకప్పుడు టీడీపీకి కంచుకోట. అయితే ఇప్పుడు పార్టీని నడిపించే నాథుడు లేక డీలా పడడంతో చంద్రబాబు / జిల్లా పార్టీ పెద్దలు ఇక్కడ పార్టీ పగ్గాలు మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబుకు అప్పగించాలని చూస్తున్నారు. ఆనంద్‌బాబు గుంటూరు వాసే? ఆయన గతంలో నగరంలో కార్పొరేటర్‌గా కూడా గెలిచారు. 2009 ఎన్నికల్లోనే ఆయనకు ప్రత్తిపాడు ఇవ్వాలనుకున్నా ఆయన రాజకీయ గురువు ఆలపాటి రాజా చక్రం తిప్పడంతో ఆయనకు వేమూరు సీటు ఇచ్చారు. అక్కడ రెండు సార్లు గెలిచిన ఆనంద్‌బాబు గత ఎన్నికల్లో ఓడిపోయారు. గుంటూరులో ఉంటోన్న ఆయనకు వేమూరు చాలా దూరం.. అదే ప్రత్తిపాడులో అయితే గుంటూరు నుంచే రాజకీయం చక్కపెట్టేయవచ్చు. దీంతో పాటు అటు సమీకరణలు? ఇటు హోం మంత్రిని ధీటుగా ఎదుర్కోవాలంటే జిల్లా ఎస్సీ వర్గంలోనే కాకుండా? పార్టీలో మంచి పట్టు ఉండడం.. అటు వివాద రహితుడిగా ఉండడంతో ఆనంద్‌బాబు అయితేనే కరెక్ట్ అని అటు అధిష్టానం, ఇటు జిల్లా నాయకత్వం నిర్ణయానికి వచ్చిందట. వేమూరు నుంచి పోటీకి ఈ సారి చాలా మంది ఆసక్తిగా ఉన్నారు. నిన్నటి వరకు ప్రత్తిపాడులో పార్టీకి బలమైన నేతగా ఉంటారనుకున్న డొక్కా కూడా కండువా మార్చేయడంతో ఇప్పుడు నక్కా ఆనంద్‌బాబుకు ఇక్కడ పార్టీ పగ్గాలు అప్పగించే ఆలోచనలో అధిష్టానం ఉంది. ఇటు ఆయన కూడా ప్రత్తిపాడు పగ్గాలు స్వీకరించేందుకే ఆసక్తితో ఉన్నారని కూడా తెలుస్తోంది. మరి ఆనంద్‌బాబుకు కొత్త నియోజకవర్గంలో రాజకీయం ఎలా కలిసొస్తుందో ? చూడాలి

# ఆంధ్రలో.. లోకేష్.. తెలంగాణలో షర్మిల పాదయాత్ర

**విజయవాడ, మార్చి 26, (ప్రజా పాలన ప్రతినిధి) :** నాలుగు రాష్ట్రాల్లో పాదయాత్రల సీజన్ మళ్లీ మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాజకీయ నేతలకు తమ పార్టీలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఇదో దగ్గరి దారిగా కనిపిస్తోంది. ప్రచారంతో పాటు నాయకుల ఇమేజ్ పెరుగుతుంది. ప్రజల్లో కొంత సానుభూతి ఏర్పడుతుంది. అన్ని ప్రాంతాలను చుట్టి రావడం వల్ల ప్రత్యక్షంగా అక్కడి సమస్యలపై నాయకులకు అవగాహన కలుగుతుంది. అందు వల్ల పాదయాత్రలు బహుముఖ ప్రయోజనాలకు కారణమవుతున్నాయి. రాజశేఖర రెడ్డి, చంద్రబాబు, జగన్ లు ఇదే మార్గంలో తమ అధికారానికి బాటలు వేసుకున్నారు. గడచిన రెండు దశాబ్దాల్లో తెలుగు రాష్ట్రాల్లో వీటి ప్రాబల్యం బాగా పెరిగింది. ఇటీవల తీన్మార్ మల్లన్న వంటి సామాన్యుడు పాదయాత్రతో ఎమ్మెల్సీ ఎన్నికలో తన ఇమేజ్ ను అమాంతం పెంచుకుని అధికార పార్టీకి చుక్కలు చూపించారు. వీటన్నిటిని పరిగణనలోకి తీసుకుంటే వచ్చే అయిదారు నెలల కాలవ్యవధిలో ఇద్దరు ప్రముఖ నేతలు అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ లలో పాదయాత్రలకు సన్నాహాలు చేసుకోనున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. రాజన్న రాజ్యం పేరిట తెలంగాణలో కొత్త పార్టీకి శ్రీకారం చుట్టాలనుకుంటున్న షర్మిల తెలంగాణ కేంద్రంగా యాత్రకు శ్రీకారం చుడతారని ప్రచారం సాగుతోంది. మరోవైపు తెలుగుదేశం పార్టీకి పునరుజ్జీవం కల్పించేందుకు లోకేశ్ ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్ర చేయాలనే డిమాండ్ పార్టీ నుంచి వినవచ్చినట్లు తెలుస్తోంది. వీరి ప్రాంతాలు వేరు, కానీ ప్రజలతో





అనుబంధం పెంచుకోవడం ద్వారా రాజకీయ ఉత్థానానికి బాటలు వేసుకోవాలనేది అంతిమ లక్ష్యం. షర్మిల పార్టీ వ్యవహారం ఇప్పటికీ అంతుచిక్కని రహస్యం. ఎవరో వెనక ఉండి నడిపిస్తున్నారనే అనుమానం వెన్నాడుతోంది. ఆమె తన పార్టీ ద్వారా ఏం సాధించదలచుకున్నారో రెండు రాష్ట్రాల్లోని నాయకులకు సందేహమే. నిజంగానే తెలంగాణ ఫోకస్ గా పార్టీ నడుపుతారా? లేకపోతే అవకాశాన్ని బట్టి ఆంధ్రకు విస్తరిస్తారా? అనే అనుమానాలూ ఉన్నాయి. ముందుగా ప్రజల్లో యాక్టివ్‌గా ఉండి పొలిటికల్ కసరత్తు చేసేందుకు తెలంగాణ గడ్డను వేదికగా వినియోగించుకుంటున్నారనే భావన వ్యక్తమవుతోంది. వై.ఎస్. అడుగు జాడలకు వ్యతిరేకంగా ఆంధ్రాలో ఏదేని పరిణామం చోటు చేసుకుంటే స్పందిస్తారు. అంతవరకూ తెలంగాణనే తన కార్యక్షేత్రంగా కొనసాగిస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. పూర్తిగా ఆంధ్రాను వదిలేస్తారని ఎవరూ చెప్పడం లేదు. తెలంగాణకు సంబంధించి పెద్దగా రాజకీయ ఆకాంక్షలు, ఆశలు పెట్టుకునే వాతావరణం లేదు. ఏప్రిల్ లో తొలి బహిరంగ సభ నిర్వహించనున్న ఖమ్మం జిల్లాతో పాటు నల్గొండ, హైదరాబాద్; రంగారెడ్డి ప్రాంతాలలో మాత్రమే పార్టీకి కొంత కదలిక వస్తుందని అంచనా. ముఖ్యంగా ఈ నాలుగు జిల్లాల్లో 13 నియోజకవర్గాల్లో కొంత ప్రభావం చూపించగలుగు తారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో బలహీనపడిన స్థితిలో ఉన్న తెలుగుదేశం పార్టీ, షర్మిల పెట్టబోయే పార్టీలు రెండూ ఇంచుమించు ఒకే విధమైన బలాబలాలను కలిగి ఉంటాయని పేర్కొంటున్నారు. ఓవరాల్ గా ఫలితాలను తారుమారు చేయగల స్థాయి రాకపోవచ్చునంటున్నారు. పక్క రాష్ట్రంలో అధికారంలో ఉండి , తెలంగాణలో బలమైన ఇన్ ఫ్లూయన్స్ ఉన్నప్పటికీ జగన్ మోహన్ రెడ్డి తనది కాదని ఈ రాష్ట్రాన్ని వదిలేసుకున్నారు. రాజకీయంగా ఇక్కడ పెద్దగా సాధించేదేమీ లేదనేది ఆయన నమ్మకం. అటువంటి వాతావరణంలో షర్మిల రంగంలోకి దిగి రాజన్న రాజ్యం స్థాపిస్తాననడం ఒక రకంగా మొండితనమే. గతంలో 3,112 కిలోమీటర్ల పాదయాత్ర ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రజల్లో రాజకీయ వేడి రగించిన ఘనత షర్మిలకే దక్కుతుంది. ప్రపంచ చరిత్రలోనే ఒక మహిళ ఇంతటి సుదీర్ఘ పాదయాత్ర చేసిన సంఘటనలు లేవు. అప్పుడు షర్మిల కష్టం వైసీపీకి ఉపయోగపడింది. ఇప్పుడు తన సొంత రాజకీయ భవిష్యత్తు కోసం మరోసారి పాదయాత్ర ద్వారా ప్రజలను పలకరించాలని ఆమె యోచిస్తున్నారు.

వై.ఎస్. అభిమానులందరూ పార్టీ గూటికి చేరేందుకు పాదయాత్రను మించి సాధనం లేదనేది షర్మిల ఆంతరంగికుల వ్యూహం. పార్టీ నిర్మాణానికి ఈచర్య ఉపయోగపడుతుంది. ప్రజా క్షేత్రంలో ప్రదాన పక్షంగా పోటీనిచ్చేందుకు కూడా ఇదే సరైన మార్గమని పరిశీలకులు చెబుతున్నా రు. చంద్రబాబు నాయుడి తర్వాత ఎవరన్న ప్రశ్న తలెత్తదు. కానీ రాజకీయ సామర్థ్యం విషయంలో సవాలక్ష సందేహాలు వెన్నాడుతున్నాయి. లోకేశ్ ఇంతవరకూ తనను తాను నిరూపించుకోలేకపోయారు. 2014 ఎన్నికలకు ముందు 2800 కిలోమీటర్ల పాదయాత్ర చేసి చంద్రబాబు రికార్డు సృష్టించారు. పార్టీకి సానుభూతి రావడానికి కారణమయ్యారు. ప్రస్తుతం పార్టీ నిస్తేజమై పోయి కనిపిస్తోంది. నాయకుడిగా కార్యకర్తలలో ముద్ర వేసుకోవడానికి, ప్రజలకు చేరువ కావడానికి తండ్రి తరహాలోనే లోకేశ్ పాదయాత్ర చేపట్టాలని ఇటీవల కొందరు ముఖ్యులు సూచించినట్లు సమాచారం. అయితే ఇది తగిన సమయమేనా? అన్న ప్రశ్న టీడీపీని వెన్నాడుతోంది. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ద్వారా 3,648 కిలోమీటర్ల రికార్డు సాధించారు.

దానిని అధిగమించే విధంగానే ప్రణాళిక ఉండాలనేది మరికొందరి సూచన. తెలంగాణపై టీడీపీకి పూర్తిగా ఆశ చావలేదు. కానీ అక్కడ పాదయాత్ర చేయడం వృథా ప్రయాస అని ఆంధ్రా నాయకులు చెబుతున్నారు. ఒకరాష్ట్రానికే పరిమితం అయితే గరిష్ఠంగా ప్రయోజనముంటుం దంటున్నారు. మొత్తమ్మీద డైలమా కొనసాగుతోంది. మొత్తమ్మీద లోకేశ్ ప్రజల్లోకి వెళ్లాల్సిందేననేది పార్టీలో డిమాండ్. లేకపోతే పార్టీకి వారసుడిగా తనను తాను క్లెయిం చేసుకునే చాన్సు మిస్సవుతారనేది మెజార్టీ అభిప్రాయం.

# వరుస భేటీల ఆంతర్యం.. ఏమిటో

**విశాఖపట్టణం, మార్చి 26, (ప్రజాపాలనప్రతినిధి) :** ఒక రాజకీయ నాయకుడు సుదీర్ఘమైన ఆలోచన చేస్తేనే మిగిలిన వారు బుర్ర పట్టుకుంటారు. అలాంటిది ఒకరికి ముగ్గురు అన్నట్లుగా ఒక చోట చేరి మంతనాలను జరిపారూ అంటే అందులో కీలకమైన విషయాలే ప్రస్థావనకు వచ్చి ఉంటాయనుకోవాలి. సరిగ్గా ఈ సందేహమే ఇపుడు వైసీపీ పెద్దలను కూడా అసలు స్థిమితంగా ఉండనీయడంలేదు. విశాఖలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వైసీపీకి కంట్లో నలుసుగా మారుతున్నారు. గంటా శ్రీనివాసరావు ఇపుడు సొంత రాజకీయానికి తెర తీశారు. అటు వైసీపీ, ఇటు టీడీపీలకు సమాన దూరం పాటిస్తూ ఆయన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కావడం మీద భావసారూప్యం కలిగిన వారిని కూడగడుతున్నారు. మరో వైపు హఠాత్తుగా హైదరాబాద్ వెళ్ళి మరీ తెలంగాణా మంత్రి కేటీఆర్ ని విశాఖకు ఆహ్వానించారు. ఇక ఏపీలో కొందరు ప్రముఖ నేతలతో కూడా ఆయన చర్చలు జరుపుతున్నారు. దాంతో ఆయన మీద వైసీపీ ఎంపీ విజయ్సాయిరెడ్డి ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. విశాఖ స్టీల్ ఉద్యమానికి గంటలు కట్టి సొంత రాజకీయాన్ని గంటా శ్రీనివాసరావు చూసుకుంటున్నారు అంటూ హాట్ కామెంట్స్ చేశారు. విశాఖలో భూ గంట మోగించినది ఎవరో అందరికీ తెలుసు అంటూ ఆయన అనుచరుల భూ కబ్జా భాగోతాలను తెర మీదకు తెచ్చారు. ఇక గత ఎన్నికల్లో ఓటమి పాలు అయిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఇపుడు మళ్ళీ యాక్టివ్ కావడం కూడా వైసీపీని కలవరపెడుతోంది. దాదాపుగా రెండు లక్షల డెబ్బై అయిదు వేల ఓట్లను విశాఖ లోక్ సభ ఎన్నికల్లో కైవశం చేసుకున్న జేడీ వచ్చే ఎన్నికల్లో పోటీకి రెడీ అంటున్నారు. దానికి గానూ ఆయన కార్యక్షేత్రాన్ని విశాఖగా ఎంచుకున్నారు. ఆయన కూడా విశాఖలోనే మకాం వేసి మరీ పొలిటికల్ గా యాక్టివ్ అయ్యారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మీద జేడీ కూడా ఉద్యమిస్తున్నారు. ఇపుడు ఆయన గంటా శ్రీనివాసరావు తో తరచూ భేటీలు వేయడంతో వైసీపీలో అసహనం పెరుగుతోందా అన్న చర్చ వస్తోంది. ఈ క్రమంలో మళ్ళీ జేడీ మీద కూడా వైసీపీ విమర్శలు స్టార్ట్ చేసింది. ఆయన పదవిలో ఉన్నపుడు అధికారంలో ఉన్న వారికి ఊడిగం చేసి ఇపుడు మాత్రం వివేకానందుడి మాదిరిగా నీతులు చెబుతున్నారు, ఆయన స్టీల్ ప్లాంట్ ని ఉద్ధరించేది ఏంటి అంటూ విజయసాయిరెడ్డి ఘాటైన వ్యాఖ్యలే చేశారు. వీరికి తోడు అన్నట్లుగా మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా విశాఖలో ప్రత్యక్షం అయ్యారు. ఆయన ఇపుడు వైసీపీని జగన్ ని గట్టిగానే టార్గెట్ చేస్తున్నారు. గంటా శ్రీనివాసరావు తో భేటీ అయ్యారు. మరి ఈ ముగ్గురి మంతనాలు ఏంటి, వేరి ఆలోచన లు ఏంటి అన్నది తెలియకనే వైసీపీ విలవిలలాడుతోంది అంటున్నారు. మొత్తానికి విశాఖలో చక్రం తిప్పుతున్న విజయసాయిరెడ్డికి గంటా మార్క్ పాలిటిక్స్ కానీ జేడీ యాక్టివ్ కావడం కానీ నచ్చడంలేదు అంటున్నారు. చూడాలి మరి ఈ పరిణామాలు ఏ వైపునకు దారితీస్తాయో.

# ప్రివిలేజ్ నోట్‌తో... నిమ్మగడ్డ కు కోపం

**విజయవాడ, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) :** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహించకపోవడానికి అనేక కారణాలు కన్పిస్తున్నాయి. ఆయన కరోనా వైరస్ తీవ్రంగా ఉన్న రోజుల్లోనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకపోయినా పట్టుబట్టి న్యాయస్థానం ఆదేశాలతో నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎన్నికలను నిర్వహించారు. తొలి షెడ్యూల్ కూడా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పక్కన పెట్టి పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం అప్పట్లో చర్చనీయాంశమైంది. నిజానికి నిమ్మగడ్డ రమేష్ కుమార్ మున్సిపల్ ఎన్నికల తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తమయ్యారు. ఈ మేరకు అధికారులతో సమీక్ష కూడా నిర్వహించారు. కానీ వరసగా జరిపిన ఎన్నికల్లో అధికార వైసీపీ అఖండ విజయం సాధించడం, ప్రజలు ఏకపక్షంగా తీర్పు చెప్పడం కూడా నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో వెనకడుగు వేయడానికి కారణమయింది. మరోవైపు ప్రివిలేజ్ కమిటీ నోటీసులు కూడా నిమ్మగడ్డ రమేష్ కుమార్ ను ఇబ్బంది పెట్టాయని అంటారు. తనను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని నిమ్మగడ్డ రమేష్ కుమార్ భావించారు. ఇక ప్రభుత్వంతో తనకు పడదని భావించిన నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఈ ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. నిజానికి ఇన్ని ఎన్నికలను నిర్వహించిన నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించడం పెద్ద కష్టమేమీ కాదు. కేవలం ఆరు రోజుల ప్రక్రియ మాత్రమే ఉంది. అయినా నిమ్మగడ్డ రమేష్ కుమార్ వెనక్కు తగ్గడానికి ప్రభుత్వంతో పేచీ పెట్టుకోవడం ఈ సమయంలో ఎందుకని ఆయన భావించారంటారు. పైగా ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేస్తుండటంతో తనకెందుకొచ్చిన ఇబ్బంది అని నిమ్మగడ్డ రమేష్ కుమార్ భావించారు. పైగా టీడీపీ, జనసేన వంటి పార్టీలు కూడా నిమ్మగడ్డ రమేష్ కుమార్ పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయడానికి ఇష్టపడలేదు.




# ప్రజారోగ్య వ్యవస్థను పటిష్ట పరచండి.. ప్రజలకు కనీస వసతులు కల్పించండి

డా. యం . సురేష్ బాబు,
రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక

అనంతపురం, మార్చి 26, (ప్రజా పాలన ప్రతినిధి) :ప్రజా ఆరోగ్య కేంద్రాలు పటిష్ట పరచే బాధ్యత ప్రభుత్వానిదే. వ్యాక్సినేషన్ ప్రక్రియ నత్త నడక నడుస్తున్నందుకు ప్రధాన కారణం ప్రభుత్వాలు సరియైన చొరవ చూపక పోవడమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బి. పి, షుగర్ టెస్టులు చేయడానికి అపరిటీస్ లేక పోవడం, ఇంకా థర్మల్ స్కానర్లు, నిల్వ చేసుకోవడానికి ఫ్రీజర్లు లేక పోవడంతో ఆరోగ్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నగర శివారు ప్రాంతాల్లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లలో ప్రజలు వస్తున్నా అరగంట నుండి గంట సమయం వేచివుండాల్సిన పరిస్థితి. తగినంత సిబ్బంది లేకపోవడం, టీకా తీసుకున్న తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేయక పోవడం వలన వయోవృద్ధులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అపోలో వారి నేతృత్వంలో చాల ఆరోగ్య కేంద్రాల్లో టీకా పంపిణి జరుగుతున్నది. ప్రభుత్వం లక్ష్యమేమో అందరికి టీకా అంటున్న ఆశించిన మేరకు ముందుకు వెళ్లలేక పోతున్నది. ప్రజల్లో టీకా పట్ల సరైన అవగాహన లేకపోవడం, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టక పోవడం. ఆరంభ సూరత్వం, ప్రచార ఆర్భాటం తప్ప చేసింది ఏమి లేదు. టీకా వలన వచ్చే ఇబ్బందుల గురించి వివరించే నాథుడే లేడు. ఏ మందులు వేసుకోవాలి,ఏ తిండి తినాలి అని వివరించే వారు కరువయ్యారు. జ్వరం, వాంతులు, విరోచనాలు అయితే ఏ మాత్రలు వాడాలి, డైక్లో ఫైనాక్ మాత్రలు వాడకూడదు అని ప్రజలకు వివరించాలి. ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా యం. సురేష్ బాబు, జిల్లా కార్యదర్శి బాయినేని నాగేంద్ర ప్రసాద్, వి సురేష్ కుమార్ తదితరులు జిల్లాలోని చాల ప్రాథమిక కేంద్రాలు సందర్శించి, ఎండ వేడిని తట్టుకునేల, టీకా కు వచ్చిన ప్రజలకు కూర్చోడానికి కుర్చీలు లేకపోవడం, శానిటరీ కిట్లు, థర్మల్ స్కానర్లు, హ్యాండ్ శానిటైజర్లు లేక పోవడం గమనించి జిల్లా వైద్య అధికారులకు తెలియచేశారు



# మెగాస్టార్ మూవీ ప్రేక్షకులను మెప్పించిందా..?




మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన లేటెస్ట్ పొలిటికల్ థ్రిల్లర్ "వన్". సంతోష్ విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి బాబీ మరియు సంజయ్ కలిసి స్టోరీ అందించారు. ఇచ్చాయిస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఆర్. శ్రీలక్ష్మి ఈ సినిమాని నిర్మించారు. ఇందులో మురళీ గోపి - జగదీష్ - అలెన్సియర్ లే లోపేజ్ - సుధీర్ కరమణ తదితరులు ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. మమ్ముట్టి కేరళ ముఖ్యమంత్రిగా కనిపించిన 'వన్' సినిమా ఈరోజు శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'వన్' సినిమా ట్రైలర్ లో మమ్ముట్టి గెటప్ ఆయన పలికిన పవర్ ఫుల్ డైలాగ్స్ సినిమాపై ఆసక్తిని కలిగించాయి. ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయాల్లో అడుగుపెట్టిన ఒక సాధారణ వ్యక్తి ముఖ్యమంత్రిగా ఎదిగే క్రమంలో ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు.. సీఎం అయ్యాక అతనికి ఎదురైన రాజకీయ సవాళ్ళు ఏంటి.. ప్రతిపక్షాల కుట్రలను తట్టుకుని తను అనుకున్న లక్ష్యాన్ని ఎలా సాధించడానేది ఈ చిత్ర కథ. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన 'వన్' సినిమా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన తెచ్చుకుంది. ఇటీవలే 'ప్రీస్ట్' సినిమాతో సక్సెస్ అందుకున్న మమ్ముట్టి 'వన్' లో కూడా తన పాత్రకు న్యాయం చేసారని.. సినిమా మొత్తం తన భుజాలపై వేసుకుని నడిపించారని అంటున్నారు. అయితే కథగా చెప్పుకోడానికి బాగున్నా కథనం మరీ వీక్ గా ఉందని కామెంట్స్ వచ్చాయి. ఫస్ట్ హాఫ్ పూర్తిగా నిరాశ పరచగా.. సెకండ్ హాఫ్ లో అక్కడక్కడా ఓకే అనిపించిందని.. క్లైమాక్స్ మాత్రం బాగుందని టాక్ వచ్చింది. ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం సమకూర్చగా.. వైడీ సోమ సుందరమ్ సినిమాటోగ్రఫీ అందించారు. మొత్తం మీద మెగాస్టార్ మమ్ముట్టి 'వన్' చిత్రానికి యావరేజ్ రిపోర్ట్స్ వచ్చాయని అర్థం అవుతోంది.

# కవ్వించి హత్యలు చేసే కిలేడీ పాత్రలో..?





మత్తు కళ్లతో చిత్తు చేయడం కొందరికి హ్యాబిట్. ఈ విషయంలో ఆరితేరిపోయిన ఈ బ్యూటీ ఎవరో పరిచయం చేయాల్సిన అవసరమే లేదు. అందాల రాశీ ఖన్నా కిల్లింగ్ ఫోటోషూట్లు యువతరంలోకి సునామీ స్పీడ్ తో దూసుకుపోతున్నాయి. ఆరబోతలో రాశీ ఎక్కడా తగ్గకపోవడంతో.. ఓ రేంజులోనే వైరల్ అవుతున్నాయి. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ తో అభిమానులకు టచ్ లోకి వచ్చింది రాశీ. ఈ ఫోటోలకు ఆసక్తికర క్యాప్షన్ని ఇచ్చింది. మరో రోజు. మరొక హత్య.. లిక్స్! అంటూ మత్తు కళ్లతో అగ్గి రాజేసింది. BetweenTheShots పేరుతో షేర్ చేసిన ఈ ఫోటో వైరల్ గా మారింది. రాశీ ప్రస్తుతం ఫ్యామిలీ మ్యాన్ దర్శకులు రాజ్ అండ్ డీకే రూపొందిస్తున్న తాజా వెబ్ సిరీస్ లో నటిస్తోంది. ఈ సిరీస్ లో రాశీ కిల్లర్ పాత్రలో నటిస్తోందని తను ఇచ్చిన హింట్ ని బట్టి అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర కెరీర్ మ్యాటర్ కి వస్తే... రాశి ఖన్నా వరుస సినిమాలతో బిజీగా ఉంది. తుగ్లక్ దర్బార్- అరణ్మనై 3- మేథావి లాంటి తమిళ చిత్రాలు సహా మలయాళంలో భ్రమం అనే చిత్రంలో నటించింది. తెలుగులో గోపిచంద్ తో పక్కా కమర్షియల్ చిత్రంలో నటిస్తోంది.

## 'కె3 కోటికొక్కడు'గా కిచ్చా సుదీప్



కన్నడ సూపర్ స్టార్ కిచ్చా సుదీప్, మడోన్నా సెబీస్టియన్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'కోటిగోబ్బ 3'. శ్రద్ధా దాస్ కీలక పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని కన్నడలో అత్యధిక బడ్జెట్‌లో ఎమ్.బి. బాబు నిర్మించారు. శివ కార్తీక్ దర్శకత్వం వహించగా.. అర్జున్ జన్య సంగీతం అందించారు. ఇప్పటికే కన్నడలో రిలీజ్ అయిన టీజర్, సాంగ్స్ సూపర్ హిట్ అవడంతో సినిమాపై భారీ అంచనాలను నెలకొని ఉన్నాయి. ఈ చిత్ర తెలుగు డబ్బింగ్ రైట్స్, ఓవర్సీస్ రైట్స్ శ్రేయస్ మీడియా అనుసంధానిత సంస్థ గుడ్ సినిమా గ్రూప్ ఫ్యాన్సీ అమౌంట్‌కు దక్కించుకుంది. అంతే కాదు ఈ చిత్రానికి తెలుగు టైటిల్‌గా 'కె3 కోటికొక్కడు' అని కూడా ఆ సంస్థ ఖరారు చేసింది. చిత్ర ఫస్ట్ లుక్‌ని శుక్రవారం విడుదల చేశారు.

# ట్రైలర్‌కి ముందే పవన్‌ని అలా బుక్ చేశాడట!




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన వకీల్ సాబ్ ఏప్రిల్ 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. కానీ ఇప్పటివరకూ పవన్ మీడియా ముందుకు రాకపోవడమే ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవలే డబ్బింగ్ కూడా పూర్తి చేసేసిన పవన్ మునుముందు ప్రీరిలీజ్ వేడుకలో సందడి చేయనున్నారు. కానీ.. మీడియాతో పర్సనల్ ఇంటరాక్షన్స్ ఉంటాయా? అంటే అందుకు సమాధానం లేదు. దీంతో నిర్మాత దిల్ రాజు తెలివిగా ఆయనను లాక్ చేసి ఇంటర్వ్యూ కూడా ప్రిపేర్ చేసేశారని తెలిసింది. అలా డబ్బింగ్ మూడ్ లో ఉన్న పవన్ వద్దకే యాంకర్ ని రప్పించి చకచకా గంటలో ఇంటర్వ్యూ తీసేసుకున్నారట. బహుశా వకీల్ సాబ్ రిలీజ్ ముందు అన్ని మీడియాలకు ఈ ఇంటర్వ్యూనే రాజు బృందం అందిస్తుంది. అయినా పవన్ మూడ్ ని అర్థం చేసుకుని తెలివిగా ఇంటర్వ్యూ లాక్కున్న నిర్మాతగా రాజుగారి ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేం! అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయ్. గంట నిడివితో ఇంటర్వ్యూని ఎడిట్ చేసి సినిమా విజువల్స్ తో ఫైనల్ ప్రొడక్ట్ ప్రిపేర్ చేయాల్సి ఉంటుంది. ట్రైలర్ లాంచ్ కి మూడు రోజుల సమయం ఉంది. ఆ తర్వాత ప్రీరిలీజ్ వేడుకను కొద్ది పాటి గ్యాప్ తో భారీగా ప్లాన్ చేశారు. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ పింక్ కి రీమక్ గా వస్తున్న ఈ చిత్రంతో బ్లాక్ బస్టర్ కొట్టడమే ధ్యేయంగా పవన్ డెడికేటెడ్ గా పని చేసిన సంగతి తెలిసిందే. ఆదిత్య శ్రీరామ్ దర్శకత్వంలో దిల్ రాజు - బోనీకపూర్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

# వేల కోట్ల స్కామ్‌స్టర్‌గా నాగార్జున?



కింగ్ నాగార్జున ప్రస్తుతం వైల్డ్ డాగ్ రిలీజ్ ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. తదుపరి ఆయన అతిథి పాత్ర పోషించిన పాన్ ఇండియా మూవీ బ్రహ్మాస్త్ర కూడా రిలీజ్ కి సిద్ధమవుతోంది. మరోవైపు కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో బంగార్రాజు చిత్రాన్ని ప్రారంభించేందుకు నాగ్ సిద్ధమవుతున్నారు. ఇంత బిజీ షెడ్యూల్ నడుమ కింగ్ నాగార్జున ఓ పాపులర్ వెబ్ సిరీస్ సీక్వెల్లో నటించే ఆలోచన చేస్తున్నారని కథనాలొస్తున్నాయి. తనకు ఓ వెబ్ సిరీస్ లో నటించాలనుందని నాగార్జున ప్రకటించగానే రకరకాల రూమర్లు పుట్టుకొస్తున్నాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. స్కామ్ 1992 వెబ్ సిరీస్ పై ప్రశంసలు కురిపించారు. భారతీయ ల్లో బెస్ట్ సిరీస్ ఇది. బాగా లైక్ చేశాను. 1990 లలో హర్షద్ మెహతా కథను తెరపై చిత్రీకరించిన విధానం నచ్చింది. ప్రస్తుతం వెబ్ సిరీస్ కోసం చర్చలు జరుపుతున్నాను అని నాగ్ అన్నారు. స్కామ్ 1992 దర్శకుడు హన్సాల్ మెహతా నాగ్ ప్రశంసలకు సంతోషించారు. నాగ్ వీడియోను ఉటంకిస్తూ.. హన్సాల్ ట్వీట్ చేశారు. ఇది నాకు గొప్ప ప్రశంస. నాగ్ సర్ చ స్కామ్ 1992 పై మాట్లాడారు.. డ్యూడ్! అంటూ ట్వీట్ చేశారు. హన్సాల్ ప్రస్తుతం స్కామ్ 1992 సీక్వెల్ కథాంశాన్ని రెడీ చేస్తున్నారు. ఈ సీక్వెల్ కి స్కామ్ స్కామ్ 2002: ది క్యూరియస్ కేస్ ఆఫ్ అబ్దుల్ కరీం తెల్గి అనే టైటిల్ నిర్ణయించారు. వేల కోట్ల పోస్టల్ స్టాంప్స్ కుంభకోణానికి పాల్పడి అరెస్టయిన తెల్గి జీవితంపై సిరీస్ ఇది. రూ.9000 జీతానికి పని చేసిన ఓ యువకుడు 1.4 బిలియన్ డాలర్ల (100 బిలియన్లు) స్కామ్ ఎలా చేశాడన్నదే ఈ సినిమా కథాంశం. ఈ సిరీస్ లో ప్రధాన పాత్రధారిగా నాగార్జున నటిస్తారా? అన్నది వేచి చూడాలి. వెబ్ సిరీస్ లో నటించేందుకు చర్చలు జరుపుతున్నానని నాగ్ ప్రకటించారు కాబట్టి ఆయన స్కామ్ 1992 సీక్వెల్లో నటిస్తారన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి.. అయితే దీనిని ఆయన స్వయంగా ధృవీకరించాల్సి ఉంటుంది.

# క్లీవేజ్ షోతో.. రెచ్చగొడుతున్న ప్రభాస్ హీరోయిన్!



ప్రిన్స్ మహేష్ బాబు సరసన 1 నేనొక్కడినే చిత్రంతో టాలీవుడ్ రంగ ప్రవేశం చేసింది నార్త్ బ్యూటీ కృతి సనన్. ఆ తర్వాత అక్కినేని వారబ్బాయి నాగచైతన్యతో కలిసి దోచుకునే ఆటలాడింది. కానీ.. 'దోచెయ్' సినిమాతోనూ తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకోలేకపోయింది. దీంతో.. రిటర్న్ టూ బాలీవుడ్ అంటూ ముంబై బాటపట్టింది. అక్కడ మాత్రం అమ్మడి లక్ మారిపోయింది. షారూక్ అక్షయ్ వంటి టాప్ స్టార్ లతో సినిమాలు చేస్తూ జెండా ఎగరేసింది. తాజాగా.. రెబల్ స్టార్ ప్రభాస్ - దర్శకుడు ఓం రౌత్ కాంబోలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఆదిపురుష్'లో సీత పాత్రలో నటిస్తోంది. అయితే.. సినిమాల్లో ఎంత బిజీ అయినా.. సోషల్ మీడియాకు డిస్టెన్స్ మాత్రం పాటించేది లేదంటోంది కృతి. అంతేకాదు.. గ్లామర్ డోస్ కూడా తగ్గించే ప్రసక్తే లేదంటోంది. లేటెస్ట్ గా ఇన్ స్టా గ్రామ్ లో పోస్టు చేసిన ఈ అమ్మడి హాట్ పిక్ యూత్ మతిపోగొట్టేస్తోంది. తడి అందాలతో ఎద పొంగులను కూడా ఆరబెట్టుకుంటున్న ఈ చిత్రం.. సోషల్ మీడియాలో మంటలు పుట్టిస్తోంది.

# డీకంపెనీ బ్యూటీ దిమ్మతిరిగే ట్రీట్



నైనా గంగూలీ .. ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు. ఆర్జీవీ డిస్కవరీగా సుపరిచితమైన ఈ బ్యూటీ వంగవీటి సినిమాలో రత్నకుమారి పాత్రలో పద్ధతిగా కనిపించింది. అదొక్కటే చివరి ట్రెడిషనల్ రోల్. ఆ తర్వాత ఆవిడ ఈవిడేనా? అనేంతగా చెలరేగి రొటీన్ కి భిన్నంగా గ్లామరస్ పాత్రలతో అగ్గి రాజేస్తోంది. చరిత్రహీన్ అనే వెబ్ సిరీస్ ఫ్రాంఛైజీ నాయికగానూ నైనా కొనసాగుతోంది. ఆర్జీవీ రూపొందించిన బ్యూటిఫుల్ చిత్రంలో కాకలు పుట్టించే రేంజులో చెలరేగింది. ఆర్జీవీకే చెందిన డీకంపెనీ రూపొందించిన డేంజరస్ అనే మూవీలోనే లెస్బియన్ గా నటిస్తోంది. జోహార్ అనే వేరొక మూవీలోనూ నాయిక. అయితే ఇటీవల క్రైసిస్ వల్ల నైనా నటించిన సినిమాలేవీ రిలీజ్ కి రావడం లేదు. ఆ క్రమంలోనే వరుస ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. ఇంతకుముందు సాటి నాయికతో లెస్బియన్ లిప్ లాక్ కి రెడీ అయ్యింది. ఆ ఫోటోలు వైరల్ అయ్యాయి. తాజాగా కెరీర్ బెస్ట్ హాటెస్ట్ ఫోటోషూట్ తో మరోసారి నైనా విరుచుకుపడింది. నెవ్వర్ బిఫోర్ అన్నంతగా చెలరేగి కొత్త లుక్ తో అభిమానులకు ఇన్ స్టా వేదికగా ట్రీటిచ్చింది నైనా. న్యూ డే .. న్యూ షూట్! ఆర్జీవీ జూమిన్ టీమ్ కి థాంక్యూ.. నా లుక్ తో నేను ప్రేమలో పడ్డాను!! అంటూ వేడెక్కించే ఫోటోలకు తగ్గట్టే ఆసక్తికర వ్యాఖ్యను జోడించింది. ప్రస్తుతం యువతరంలో నైనా ఫోటోలు అంతకంతకు హీట్ పెంచేస్తున్నాయి. అభిమానులు వీటిని వైరల్ గా షేర్ చేస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com